ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
సోమవారం 06, జులై 2026 16 పేజీలు






# ఆయిల్ ఫెడ్ టెండర్ల కుంభకోణంలో..
# అసలు దోషులెవరు?

- రూ.11 కోట్లకు పైగా లూటీ జరిగిందంటూ ఆందోళన
- ఓ పత్రిక వెల్లడించిన భయంకర విషయాలు
- సైట్ విజిట్ సర్టిఫికెట్ల మాటున రైతుశ్రమ దోపిడి
- బిడ్డింగ్‌లో పోటీ లేకుండా కుట్ర జరిగిందట
- సమాఖ్య చరిత్రలోనే ఇంత ఘోరం మునుపెన్నడూ లేదా
- "ఎక్సెస్" వెసులుబాటువెనకున్న భాగోతాలేమిటి
- ముఖ్యమంత్రికే నేరుగా ఫిర్యాదులు చేయనున్నారా
- ఈ భారీ నష్టానికి బాధ్యులైనవారిపై చర్యలేవి
- నెలలు గడుస్తున్నా కళ్లుతెరవని ఫెడరేషన్
- అదే ఎక్సెస్ ధరలతోనే బిల్లులు చెల్లిస్తున్నారా
- తక్షణం వాస్తవాలు బయటపెట్టాలంటూ రైతు సంఘాల డిమాండ్

అశ్వారావుపేటప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్ చరిత్రలోనే మునుపెన్నడూ ఇంతటి దగాకోర్ టెండర్ ప్రక్రియ జరగలేదని.,ఓ పథకం ప్రకారం బిడ్డింగ్‌లో పోటీ లేకుండా కుట్రచేసి.,అంచనాల విలువల కన్నా అత్యధికంగా "ఎక్సెస్" లు కోడ్ చేసి ఏకంగా రూ.11కోట్లకు పైగా రైతు కష్టాన్ని నిలువునా లూటీ చేశారంటూ ఇప్పటికి రెండు నెల్ల క్రితం ఓ ప్రముఖ పత్రిక ఆసక్తికర కథనాలను ఆధారాలతో బాటుగా ప్రజలముందుంచింది. నెలలు గడుస్తున్నా ఫెడరేషన్ కిక్కురుమనట్లేదు. దీనిమీద శాఖాపరవిచారణేమైనా వేశారా ? వేస్తే అందులో తేలిన నిజాలేమి? ఒకవేళ విచారణాలేదు గాడిదగుడ్డూ లేదని గాలికి వదిలేసి ఉంటే కనీసం అదయినా రైతులోకానికి చెప్పాలికదా. ఎందుకంటే ఇది ఫెడరేషన్ అధికారుల సొమ్ము కాదు. పామాయిల్ రైతు చమట. ఆయిల్‌ఫెడ్ పుట్టాక అసలింతటి ఘోరకలి లేదంటున్నారు. ఫ్యాక్టరీల్లో చేయాల్సిన అనేక సివిల్ మెకానికల్ వర్కుల టెండర్ ప్రక్రియల్లో పాల్గొనే ఏ బిడ్డరైనా "లెస్" కి వేయడం ఆనవాయితీ. కానీ అందుకు విరుద్ధంగా రూ.43.51 కోట్ల టెండర్లకు గానూ ఓపథకం ప్రకారం పోటీదారులను డమ్మీలుగా మార్చి.,తమకు కావాల్సిన వారికి మాత్రమే అత్యధిక ధర కోడ్‌చేసినా.,ఆ పనులు దక్కేలా చక్రం తిప్పి.,సమాఖ్యకు తలకొరివి పెట్టినట్లు సమస్త ఆధారాలతో సహా భాగోతాలు వీధినపడ్డాయి. అత్యంత అవినీతిమయమైన ఈ నేపథ్యాన్ని మరొక్కసారి మననం చేసుకుందాం.



2వ పేజీలో...



# ఖమ్మంలో.. ఘరానా మోసం

- యజమానులను నమ్మించి కార్లు తీసుకువెళ్లి తాకట్టులు
- ఆపై యజమానులకు కట్టుకథలు
- ఓ వికలాంగ ఒంటరి మహిళ కారును ఎత్తుకు వెళ్ళిన ఖతర్నాక్ కంత్రి డ్రైవర్
- తమ కార్ తెచ్చి ఇవ్వాలంటే తిరిగి వేధింపులు
- దాడులు చేస్తానని బెదిరింపులు
- పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఖాకీలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

16 లో..





16వ పేజీలో...

# పేదవాడి పక్షపాతి... ప్రజా ప్రభుత్వం

- పేదల కష్టాన్ని శ్రమను దోసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
- త్వరలో పేదవారికి ప్రభుత్వం శుభవార్త చెప్తుంది
- మహిళలను కోటీశ్వరులు చేయాలని 63 వేల కోట్లు రుణాలిచ్చాం
- అవుట్డోర్ స్టేడియం శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి




# ఆయిల్‌ఫెడ్ టెండర్ల కుంభకోణంలో అసలు దోషులెవరు!?

## మొదటి పేజీ తరువాయి..

**రూ.11 కోట్ల లూటీ ?**

ఈ ఏడాది ప్రారంభంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రూ.43.51 కోట్ల విలువైన సివిల్ మెకానికల్ వర్కులకు టిఎస్ ఆయిల్‌ఫెడ్ టెండర్లు పిలిచింది. సిద్దిపేట నర్మెట్టలో బిటి, స్టోమ్‌వాటర్ డ్రెయిన్, ఎడ్మిన్‌బిల్డింగ్, తదితర పనులకోసం రూ.8కోట్ల97లక్షల95వేల 765 ఒకటి, అలానే రూ.4కోట్ల54లక్షల29వేల965 మరొకటి ఇలా రెండుగా రూ.13కోట్లకు పైగా నిధులు మంజూరు ఇచ్చి టెండర్‌కాల్‌ఫర్ చేశారు. కాగా కేవలం ఓ ఎంపిక చేయబడిన కంపెనీ వారు మొదటి ఎస్టిమేషన్లో 3.65శాతం, రెండోదానికి 3.95శాతం ఎక్సెస్‌గా వేసి వర్క్ చేజిక్కించుకున్నారు. వేంసూరు మండలం కల్లూరుగూడెం ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి ఎడ్మిన్ బిల్డింగ్, ఒహెచ్‌ఎస్‌ఆర్ (వాటల్ ట్యాంక్), ఎఫ్యూలెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల కోసం అంచనా రూ.20కోట్ల 20లక్షల 50వేల804 లకు గానూ అదే "సెలెక్టెడ్ కంపెనీ" వారిచేత 1.58శాతానికి కోట్ చేయించి ధారాదత్తం చేసేసినట్లు ఆరోపణలున్నాయి. ఇక అశ్వారావుపేట యూనిట్లో 25వేల కెఎల్ అండర్‌గ్రౌండ్ పాండ్ నిర్మాణానికి రూ.2కోట్ల47లక్షల50వేలకు మళ్ళీ అదే "సెలెక్టెడ్‌కంపెనీ" 1.89శాతానికి టెండర్ వేయడంతో ఇంకేముంది అనుకున్న పనయిపోయింది. పని వీళ్లకే వచ్చింది. అలానే దమ్మపేట అప్పారావుపేట యూనిట్లో ప్రీఇంజనీరింగ్ బిల్డింగ్(పిఈబి) షెడ్, ఎంఆఈఈ షెడ్, సిసిరోడ్స్ కోసం రూ.6కోట్ల32లక్షల 72వేల912 లకు 1.75శాతం ఎక్సెస్‌తో మళ్ళీ అదే "సెలెక్టెడ్ కంపెనీ" చేజిక్కించుకున్నది. ఇక్కడ ఇంతకీ చెప్పాల్సిందేమంటే పైన ప్రస్తావించిన పనులన్నింటిలోనూ ఈ సెలెక్టెడ్ కంపెనీ ఒక్కటే కాకుండా నాటకానికి వీలుగా మరికొందరు డమ్మీ బిడ్డర్లతో కూడా చాలా అత్యధిక శాతానికి అదనంగా (ఎక్సెస్) వేయించి., పోటీ ఏకపక్షం కాదన్నట్లు నమ్మబలికి.,ఈ సెలెక్టెడ్ కంపెనీ ఒక్కటి మాత్రమే ధర్మంగా టెండర్లో పాల్గొన్నట్టు సమాజాన్ని నమ్మించి నిలువునా వంచించే ప్రయత్నాలు జరిగినట్లు ఆ పత్రిక అందించిన కథన సారాంశం.

**ఆయిల్‌ఫెడ్ చరిత్రలోనే ఇతంటి ఎక్సెస్ ఘోరం లేదట**

ఆయిల్‌ఫెడ్ చరిత్రలోనే ఇలాంటి ఎక్సెస్ ఘోరం లేదని అంటున్నారు. ఎంత వీలైతే అంతగా అంచనా వ్యయానికన్నా తక్కువగా కోట్ చేసే విధంగానే వందలకోట్ల పనులు ఇప్పటిదాకా పూర్తయినట్లు తెలుస్తున్నది. అందుకు ఈమధ్యనే జరిగిన టెండర్‌ని ఒక ప్రధాన ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అదేమంటే., నర్మెట్ట ఫ్యాక్టరీలో దాదాపు రూ.32కోట్ల విలువైన సివిల్ పనులకు కూడా "లెస్" తోనే టెండర్లు ఖరారయ్యాయి. ఒక వర్కుకి రూ.19కోట్ల75లక్షల70వేల6 లకు ఏకంగా 16.89 శాతం "లెస్" కోడ్ చేశారు. రెండో పని రూ.12కోట్ల44లక్షల62వేల235 కి గానూ 17.59శాతం "లెస్" తో టెండర్లు దక్కించుకుని సిస్కాన్‌కన్‌స్ట్రక్షన్స్ వారు ఆయిల్‌ఫెడ్‌కి రూ.కోట్ల నిధులను ఆదాచేసి పెట్టారు. అదేవిధంగా వేంసూరుమండలం కల్లూరిగూడెం ఫ్యాక్టరీలో పనుకు రూ.18కోట్ల62లక్షల37వేల654 లకు ఎస్‌సిఎస్ అనే కంపెనీ ఏకంగా 26.79శాతం తక్కువకి కోడ్ చేయడం ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించాల్సిన అంశం. కళ్ళముందే ఈమధ్యనే ఇలా లెస్‌కి కోడ్ చేసిన ఉదంతాలుండగా., ఏకంగా రూ.43.51కోట్ల పనుల్లో అడ్డగోలుగా ఎక్సెస్‌లు పెట్టి, మొత్తం 5 పనుల్లో ఏకంగా రూ.11.5కోట్ల ను లూటీ చేశారంటే వీళ్లని ఏమనాలి. నెలలు గడుస్తున్నా దీనికి సంబంధించి సంబంధిత ఉన్నతాధికారులు ఏదో ఒక ప్రకటన చేయకపోతే ఇంతకన్నా తెగింపు ఇంకోటుంటుందా అంటూ రైతుప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపితీరాలని వారి డిమాండ్. ఇకపోతే సైట్‌విజిట్ సర్టిఫికెట్లు అనేది కేవలం పనికిరాని వంకమాత్రమే. ఎవరైనా సివిల్ మెకానికల్ పనుల్ని చేయడానికి తదనుగుణ బిడ్డింగ్ సమర్పించడానికి ముందుగా ఆయా వ్యక్తులు ఒకసారి క్షేత్రస్థాయిని సందర్శించి ఈ పనికి సంబంధించిన సమస్త అవగాహన పొందాలనేది కేవలం ఓ సాంప్రదాయం. అంత మాత్రాన వారేదో చంద్రమండలంమీద కాలుమోపినంత ఘనులేమీ కాదు. వారికి సర్టిఫికెట్లు జారీచేసేస్తే వీళ్ళు దమ్మీలుగా టెండర్లో నాటకాలాడితే ఇదేమీ చట్టబద్ధమైన ప్రక్రియ కాదుకదా. రేపటినుంచీ దీనికి సంబంధించిన లోతైన విశ్లేషణలను అందించడం జరుగుతుంది.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## కీసర సంతోష్ రెడ్డి

**మోతె, జూలై 5 ప్రభాత వార్త..**

.మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కీసర సంతోష్ రెడ్డిని మూడోసారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రెండుసార్లు ఈ బాధ్యతలు నిర్వహించిన ఆయనకు మరోసారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మూడోసారి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని చెప్పారు . కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం జులై 5 ప్రభాత వార్త..**

నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆదివారం మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ తీరును, ఓటరు నమోదు, పేర్ల సవరణ, మార్పులుచేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త



ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరమళ్ళ కార్తిక్ గౌడ్, టంగుటూరి పద్మ, జిపిఒ బాలరాజ్, బూత్ లెవల్ అధికారులు వీరమళ్ళ వరమ్మ , గ్రామ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కి సత్కారం



**మోతె, జూలై 5 ప్రభాత వార్త..**

.మూడోసారి మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన కీసర సంతోష్ రెడ్డిని మండలంలోని అప్పన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు సోమగాని జానకిరాములు గౌడ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఏనుగు అశోక్ రెడ్డి, సండ్ర వెంకన్న, వార్డు సభ్యులు విమల అఖిల్, గోపగాని లింగయ్య, ఏనుగు రామిరెడ్డి, కాకి రవీందర్ రెడ్డి, గోపగాని రాములు, శ్రీనివాస్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# బహుజన ఐక్యతతోనే తెలంగాణలో అధికార మార్పు

**!భువనగిరి సభలో మాజీ ఐపీఎస్ డా. జె. పూర్ణచంద్రరావు సంచలన వ్యాఖ్యలు తీన్మార్ మల్లన్నతో కలిసి బీసీ రాజ్యాధికార ఉద్యమాన్ని బలోపేతం చేస్తా**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:తెలంగాణ రాజకీయాల్లో బహుజన రాజ్యాధికార పోరాటానికి కొత్త ఊపు కనిపిస్తోంది. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు రాజకీయంగా ఏకమైతేనే తెలంగాణలో అధికార మార్పు సాధ్యమవుతుందని, ఆధిపత్య కులాల చేతుల్లో కేంద్రీకృతమైన రాజకీయ అధికారాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా బహుజన వర్గాల చేతుల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త, విరమణ పొందిన ఐపీఎస్ అధికారి డా. జె. పూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభలో ఆయన చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణలో రాజకీయ అధికారం కొద్ది ఆధిపత్య కులాలకే పరిమితమైందని డా. పూర్ణచంద్రరావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింల ఓట్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నప్పటికీ, అధికార పంపకాల్లో మాత్రం వారికి తగిన స్థానం కల్పించడం లేదన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బహుజన వర్గాలు పాలనా వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం పొందకపోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. తెలంగాణ శాసనసభలో 119 మంది సభ్యులు ఉన్నప్పటికీ బీసీల జనాభా నిష్పత్తికి తగ్గట్టుగా ఎమ్మెల్యేలు




లేరని ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గం, కార్పొరేషన్లు, కీలక ప్రభుత్వ సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో కూడా బహుజన వర్గాలకు సముచిత స్థానం కల్పించడం లేదని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తేనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీల రాజకీయ ఆకాంక్షలకు ప్రతినిధిగా తీన్మార్ మల్లన్న ఎదుగుతున్నారని పేర్కొన్న ఆయన, మీడియా ద్వారా ప్రజా సమస్యలను నిరంతరం ప్రస్తావిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా అభివర్ణించారు. రాజకీయాల్లో సంప్రదాయ నాయకత్వానికి ప్రత్యామ్నాయంగా ప్రజా ఉద్యమాల నుంచి వచ్చిన నాయకత్వానికి దేశవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందని, అదే తరహాలో తెలంగాణలో కూడా మార్పు సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు పరస్పర విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ముందుకు వస్తే తెలంగాణ రాజకీయాల్లో చారిత్రక మార్పు ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సభ ముగింపులో "జై భీమ్... జై పూలే... జై బీసీ..." నినాదాలతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. భువనగిరి వేదికగా వెలువడిన ఈ రాజకీయ సందేశం రాష్ట్ర రాజకీయాల్లో బహుజన ఐక్యత, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం అంశాలపై మరోసారి విస్తృత చర్చకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**మోతె, జూలై 5 ప్రభాత వార్త.**

..మండలం లోని లాల్ తండా గ్రామానికి చెందిన బానోత్ రాంబాబు వివాహ మహోత్సవంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, కోల రవీందర్ గౌడ్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాత లింగాలలో వేడుకలను ప్రారంభించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, గ్రామస్తులు**

*కామేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు కోలాహలంగా పండుగ వాతావరణంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.వేడుకలను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనా రాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, ఇల్లం దు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ కేక్ కట్ చేసి ప్రారంభించారు.స్వీట్లు పంపిణీ చేసి చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కిన్నెర నాగయ్య, చామంతుల విశ్వనాథం, నల్లమోతు వెంకట నరసయ్య, మధ్యాహ్నపు రమేష్,అజ్మీర రాందాస్, వల్లభనేని అశోక్, సర్పంచ్ బలరాం నాయక్, గుడిమెట్ల శేఖర్, పర్వ్య, ఆవుల వెంకన్న, అజ్మీర శివ, అజ్మీర కృష్ణ, భూక్య సీతారాములు, కేశ గాని శ్రీనివాస్ గౌడ్, బాబు, సర్పంచ్ కమల దేవయ్య, మేకపోతుల మహేష్, బి.ఉపేందర్,డి.శబరినాథ్, గుండ్ల రమేష్, లావుడియా వినోద్ తదితరులు పాల్గొని చరణ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూడా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుచరణ్ రెడ్డి బర్త్ డే వేడుకలను నిర్వహించారు.



## నేరాలు-దారుణాలు




## చికిత్స పొందుతూ ప్రవేట్ ఎలక్ట్రిషియన్ మృతి

*నేలకొండపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :*

బోదులబండ గ్రామం నందు ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు కు గురై



ప్రవేట్ ఎలక్ట్రిషియన్ షేక్. జమీర్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామ పంచాయతీలో ప్రవేట్ ఎలక్ట్రిషియన్ గా విధులు నిర్వహిస్తున్న షేక్. జమీర్ (42) గత వారం రోజుల క్రితం పంచాయతీ లో వీధి లైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. ఖమ్మం లో పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ కు తరలించారు. వారం రోజుల నుంచి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. షేక్. జమీర్ మృతి పట్ల బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, పంచాయతీ కార్యదర్శి ఆలీ లు సంతాపంను తెలిపారు.

## బురద రహదారితో రైతులకు తీవ్ర ఇబ్బందులు

**రహదారి అంతా గుంతల మయం**

**ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన రహదారి ఏర్పాటు చేయాలని రైతుల వేడుకోలు**

*కామేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం ముచ్చర్ల నిమ్మ వాగు నుంచి కట్టు వరకు వెళ్లే రైతుల పంట పొలాల రహదారి దుస్థితిలో ఉండటంతో అన్నదాతలు అనేక ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారి మొత్తం గుంతలతో బురదమయంగా మారడంతో పాటు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగిపో యాయి.దీంతో రైతులు పంట చేలకు వెళ్లడం దినదిన గండంగా మారింది.ట్రాక్టర్లు, బండ్లు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఎరువులు,



పురుగుమందులు తీసుకెళ్లడం,పండిన పంటను మార్కెట్‌కు తరలించడం చాలా కష్టంగా ఉంది.వర్షాకాలంలో అసలు రాకపోకలు సాధ్యం కావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.అనేకమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు.ఈ సమస్యపై అనేక మార్లు సంబంధిత అధికారులకు వినతులు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ జాటోత్ జా య్ లూసీ ఆదివారం ఉపాధి హామీ పథకం ఈసీ దామాల వెంకటేశ్వర్లు,రైతులతో కలిసి రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి దుస్థితిని చూసిన సర్పంచ్ వెంటనే స్పందించి ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.నూతనంగా రహదారి ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.



## ట్రాక్టరు ప్రమాదంలో రైతు మృతి

**మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు**

*అన్నపురెడ్డిపల్లి,జూలై 05,(ప్రభాతవార్త):*

ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతిచెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజాపురం (నరసాపురం)గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపురం (నరసాపురం) గ్రామానికి చెందిన చెన్నుబోయిన రామారావు



(53). తన వ్యవసాయ క్షేత్రంలో దమ్ముచక్రల ట్రాక్టరుతో వరిపొలంను దమ్ము చేసుకొని. స్వగృహానికి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ట్రాక్టరు ఇంజన్ పైనుండి దమ్ముచక్రాల కిందపడి తీవ్రంగా గాయపడ్డాడని. సమీపంలోని రైతులు గమనించి. దమ్ము చక్రాల కింద నుండి చెన్నుబోయిన రామారావును బయటకు తీసి. అంబులెన్స్లో కొత్తగూడెంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారని. చికిత్స అందిస్తుండగా రైతు మృతి చెందాడని వైద్యుడు తెలిపారు.మృతుడు కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో ఉన్నప్పటికీ...మరోకరి జీవితంలో కంటివెలుగు నింపాలనే మానవతా భావంతో... మరణించిన వ్యక్తి కళ్ళను డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ గ్రూప్ ఐ బ్యాంక్ కు దానం చేశారని. కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. పంచనామా అనంతరం పోస్టుమార్టం జరిగిందని. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైఓ విజయసింహారెడ్డి అన్నారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మానవతాస్పూర్తితో నేత్రదానంకు అంగీకరించిన కుటుంబ సభ్యులకు పలువురు కృతజ్ఞతలతో ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గంజాయి అక్రమ రవాణాపై పాల్వంచ పోలీసుల ఉక్కుపాదం.

**రూ.14.45 లక్షల,28.9 కిలోల గంజాయి స్వాధీనం.....ఒకరు అరెస్ట్.**

*పాల్వంచ టౌన్,జూలై 5,(ప్రభాత వార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం,పాల్వంచ పట్టణ పరిధిలోని



ప్రియదర్శిని కాలనీకి చెందిన ఉప్పుగుండ్ల ప్రభాకర్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి మహబూబాబాద్‌కు ఆటోలో 28.9 కిలోల గంజాయిని తరలిస్తున్నాడు.ఈ మేరకు పాల్వంచ పట్టణంలోని సంజయ్ నగర్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.14.45 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి రూ.34 వేల నగదు,ఒక సెల్‌ఫోన్,గంజాయి తరలింపుకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా,వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పాల్వంచ టౌన్ పోలీసులు వెల్లడించారు.

## దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

*నార్కట్ పల్లి ప్రభాతవార్త జూలై 05*

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు కత్తుల దాస్ మహాజన్ హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య ఆశయాలను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల హక్కుల కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు కమటాల స్వామి, సార గణేష్, సార సైదులు, సారా మల్లేష్, కౌశిక శంకర్, కృష్ణయ్య, కమటాల దిలీప్, దినేష్, లోకేష్,స్థానిక నాయకులు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# సోషల్ మీడియా సమాజంపై ప్రభావం భద్రాచలంలో రాష్ట్రస్థాయి సెమినార్

- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో కార్యక్రమం

- జిల్లా, డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకారం

- జర్నలిస్టులందరికీ ఆహ్వానం

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**

డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సమాజంపై చూపుతున్న ప్రభావం, సమాచార ప్రసారంలో వేగం, తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర వంటి కీలక అంశాలపై విస్తృత చర్చ జరిపేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె-ఐజేయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 8 (బుధవారం) ఉదయం 10 గంటలకు భద్రాచలంలోని అక్షయ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించబడుతుంది.ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి వ్యక్తి జీవితంలో భాగంగా మారిన నేపథ్యంలో, దాని సానుకూల, ప్రతికూల ప్రభావాలు, ప్రజల్లో మీడియా విజ్ఞానం పెంపు, ఫేక్ న్యూస్‌ను గుర్తించే విధానాలు, బాధ్యతాయుత సమాచార వినియోగం, జర్నలిస్టుల పాత్ర, డిజిటల్ మీడియా భవిష్యత్తు వంటి సమకాలీన అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు రమణారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ గోపాల్‌రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



బి రాహుల్ , సబ్ కలెక్టర మృనాల్ శ్రేష్ట , జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అరుణ్ కుమార్, ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్,హెచ్ ఆర్ జి ఎం శ్యామ్ కిరణ్, తదితర ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొని ప్రసంగించనున్నారు.సెమినార్ అనంతరం టీయూడబ్ల్యూజె-ఐజేయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీతో పాటు డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి శ్రీనివాస్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ మోటార్లకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ప్రారంభం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద కమలాపురం గ్రామపంచాయతీ లో వ్యవసాయ మోటార్లకు సంబంధించి త్రీఫేస్ విద్యుత్ సరఫరాచేసే ట్రాన్స్ ఫార్మర్ ను భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ సరఫరా వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు త్నెల్ల హరికృష్ణ పెద్ద కమలాపురం సర్పంచ్ సరియం



ధనలక్ష్మి ౖ యూత్ నాయకులు కాగితల శివకుమార్ యాగడ్డీ విష్ణు వర్ష ప్రసాద్ వరస చంటి మడకం లక్ష ౖయ్య మడకం రామారావు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల పరిశీలనలో అందరూ భాగస్వామ్యం కావాలి

- న్యాయమైన ప్రతి ఓటును కాపాడాలి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని 8వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సభ్యుల సమావేశం కొల్లిపాక శివ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూ, ఓట్ల పరిశీలన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొని, న్యాయమైన ప్రతి ఓటును కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉండాలని, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో



నడిపించేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్ రావు, ఉడతా రమేష్, ఇమ్మండి నాగేశ్వరరావు, ప్రగళ్ల సతీష్, కావూరి సీతామహాలక్ష్మి ౖ, రవికిరణ్, దానియేలు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.10 లక్షల విలువైన వైద్య పరికరాలు

- అందజేసిన పసుధ ఫౌండేషన్ చైర్వన్ మంతెన వెంకట రామరాజు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.10 లక్షల విలువైన వివిధ వైద్య పరికరాలను వసుధ ఫౌండేషన్ అందజేసింది. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చాలని అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. వసుధ ఫౌండేషన్ చైర్వన్ మంతెన వెంకట రామరాజును కోరారు. ఈ క్రమంలో వసుధ ఫౌండేషన్ అధ్వర్యంలో సుమారు రూ.10 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్‌కు అందజేశారు. వసుధ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ వేగేశన శ్రీనివాస రాజు ద్వారా ఈ వైద్య పరికరాల అందజేత కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగ కార్యక్రమంలో పాల్గోన్న ప్రముఖులు మాట్లాచుటు విద్యా, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. భవిష్యత్తులోనూ వసుధ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అకాంక్షి ంచారు.



# అంగరంగ వైభవంగా గోదావరి మాత నదిహారతి

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:**

భద్రాచలం ప్రజలు భక్తుల ఆదరాభిమానాలతో గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు నిజ జేష్ఠ బహుళ పంచమి శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో సాయంత్రం 6:30 గంటలకు జైశ్రీరామయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.




# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ప్రజావాణికి అన్ని శాఖలఅధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం ప్రభాతవార్త:** సోమవారం డివిజన్ ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం మరియు వ్యక్తిగత సమస్యలతోపాటు డివిజన్లోని వివిధ రకాల సమస్యల గురించి ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ, సంబంధిత డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# గిరిజన దర్బార్ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**భద్రాచలం ప్రభాతవార్త:** సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



## పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ చెల్లింపుల కోసం...

**- ఏడో రోజుకు చేరిన సీఎంఓఏఐ రిలే నిరాహార దీక్షలు**

**రుద్రంపూర్, జులై 5 ప్రభాతవార్త:**

పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 8.40 గంటల నుంచి 9.10 గంటల వరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట అధికారులు నిరాహార దీక్షలో పాల్గొని తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. 7వ రోజు రిలే నిరాహార దీక్షలో ఎం. మధుసూదన్ రావు (ఎస్‌ఈ-ఎస్‌ఎంఎంసీ, వీకే సీఎం), ఎస్. శ్రీను (ఈఈ-ఈ ఎం, ఆర్‌సీహెచ్‌పీ), డి. రవికుమార్ (జేఈ-ఈ ఎం, ఏరియా వర్క్‌షాప్), కె. శ్రావణ్ కుమార్ (డిప్యూటీ మేనేజర్, పీవీకే5



ఇన్‌క్లైన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పే అప్‌గ్రేడేషన్‌తో పాటు పీఆర్‌పీ బకాయిలను యాజమాన్యం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఏరియాలో సర్ఫేస్ ఖాళీలను పీవీకే5 అండర్‌గ్రౌండ్ కార్మికులతో భర్తీ చేయాలి

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఐఎన్‌టీయూసీ నాయకుల వినతి**

**రుద్రంపూర్, జులై 5 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలో ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను పీవీకే 5 అండర్‌గ్రౌండ్ గనిలో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్లతోనే భర్తీ చేయాలని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ డిమాండ్ చేశారు. ఈ ప్రధాన సమస్య పరిష్కారం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వ్యక్తిగత సహాయకుడితో (పీఏ) ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, కొత్తగూడెం ఏరియాలోని సర్ఫేస్ ఖాళీలను ముందుగా పీవీకే5 అండర్‌గ్రౌండ్‌లో పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లతో భర్తీ చేసిన తరువాతే సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లకు అవకాశం కల్పించాలని సూచించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ పీఏ సానుకూలంగా స్పందిస్తూ, పీవీకే5 జనరల్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేలా చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎండీ రజాక్ వెల్లడించారు. ఇదివరకే ఈ సమస్యపై సింగరేణి డైరెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అలాగే ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌తో కూడా ఈ అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో చిలకల రాజయ్య, మల్లరపు కొమరయ్య, జల్లి కిరణ్, వెంకటస్వామి, లగ్గాల అజయ్, ఎం.ఏ. నవీర్, వినోద్, ఉపేందర్ రావు, అన్వర్, ఖాసిం, రవికాంత్, పలిక ఉపేందర్, రవీందర్, మహేష్, మురళి, దిలీప్, కమల్ తదితర ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రజా జీవితంలో అడుగుపెట్టి 20 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ మాట్లాడుతూ.. 2006లో జెడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగి తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, పేదల



సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని చెప్పారు. రేవంత్ రెడ్డి మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, టౌన్ ప్రెసిడెంట్ కురం రవి ముదిరాజ్, శివ సైదులు, బనోత్ లక్ష్మణ్, రహీం పాషా, కూరపాటి సౌజన్య, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం : సింగరేణి అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:**

తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని సింగరేణి అధికారులు స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కోల్ ఇండియాలో అమలులో ఉన్న పే అప్ గ్రేడేషన్‌ను సింగరేణి అధికారులకు కూడా వెంటనే వర్తింపజేయాలని, గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. సింగరేణిలోని 11 ఏరియాల్లో అధికారులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ దీక్షలను ఉత్సాహంగా, ఐక్యంగా కొనసాగిస్తున్నారు. యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా సానుకూల నిర్ణయం తీసుకోకపోవడంతోనే నిరసనను మరింత ఉధృతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దీక్షలకు సింగరేణిలోని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కుటుంబ సభ్యులు, మహిళలు తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏడవ రోజు దీక్షలో డాక్టర్ సురేష్, డాక్టర్ రమణయ్య, కట్ల శ్రీనివాస్, నాగేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి, కె. శ్రీనివాస్, చింత శీను, హుస్సేన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమిలీ పాఠశాలలో ఉచిత విద్యకై దరఖాస్తు చేసుకోండి

**- పరిమిత సీట్లు మాత్రమే, దరఖాస్తుకు చివరి తేదీ జులై 10**

**- కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 05:** అశ్వాపురం మండల కేంద్రంలోని ఎమిలీ పాఠశాలలో ఉచిత విద్యకై దరఖాస్తు చేసుకోవాలని, పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయని మండలంలోని తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందజేస్తున్నామని వితంతువు, ఒంటరి మహిళ, పురుషుడు, ఎవరి సంరక్షణలో అయినా పిల్లలు పెరుగుతున్నట్లయితే మండలంలో ఎక్కడి నుంచైనా మా పాఠశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులన్నిటిని పరిశీలించిన పిదప అందరికీ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని అన్నారు. ఎంపికైన విద్యార్థులు 1వ తరగతి నుండి నుండి 7 వతరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తామని అన్నారు. ఎంపిక అయిన వారు కేవలం పుస్తకాలు, యూనిఫామ్ మాత్రమే బయట తీసుకోవాలని, విద్యను మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తామని, చదువు కొరకు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. కాబట్టి ఈనెల 10వ తేదీ లోపు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని పరీక్ష నిర్వహణ తేదీ గురించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఫోన్లో సమాచారం అందిస్తామని గడువు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. వివరాలకు 99124 67858, 9182202087 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## యాప్‌లో సవరించిన మార్గదర్శకాలు నేటి నుంచి అమలు

**- రైతులు దశలవారీ బుకింగ్ విధానాన్ని అనుసరించాలి**

**- పంట విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా బుకింగ్ చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, జులై 5 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్లో పలు మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. సవరించిన ఈ మార్గదర్శకాలు నేటి నుంచి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమల్లోకి వస్తాయని చెప్పారు. యూరియా బుకింగ్‌ను పంట విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీ విధానంలో నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల వరకు సాగు చేసే రైతులు తమ పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుక్ చేసుకుని పొందవచ్చని అన్నారు . రెండు ఎకరాలకు పైగా ఐదు ఎకరాల వరకు సాగు చేసే రైతులు పంట అవసరానికి అనుగుణంగా యూరియాను రెండు విడతలుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేసే రైతులకు యూరియా మూడు విడతలుగా 40 శాతం, 30 శాతం, 30 శాతం నిష్పత్తిలో బుకింగ్ అయ్యే విధంగా యాప్‌లో మార్పులు చేసినట్లు తెలిపారు. రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీసం 20 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉండేలా నిబంధన అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం రూపొందించిన సవరించిన మార్గదర్శకాల ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి యూరియాను బుక్ చేసేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లాలో యూరియా ఎరువుల లభ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులందరికీ అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, రైతులందరూ యూరియా బుకింగ్ యాప్‌లో అమలులోకి వచ్చిన సవరించిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

## ఆరోగ్యకరమైన నారుమడి తయారీతో అధిక దిగుబడులు

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు**

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 5 ప్రభాతవార్త:**

వరి సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే ఆరోగ్యకరమైన నారుమడి తయారీకి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు ఒక ప్రకటనలో సూచించారు. నాణ్యమైన నారు మంచి దిగుబడులకు, అధిక లాభాలకు పునాది అని తెలిపారు. ఒక ఎకరానికి నాట్లు వేయడానికి సుమారు 4 సెంట్ల భూమిని నారుమడిగా సిద్ధం చేయాలని చెప్పారు. భూమిని మెత్తగా దుక్కి చేసి సమతలంగా తయారు చేయాలని సూచించారు. దమ్ము నారుమడి పద్ధతిలో సాగు చేసే రైతులు 10 నుంచి 12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ము చేసి పొలాన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విత్తనాలను ముందుగా 24 గంటలు నీటిలో నానబెట్టి, అనంతరం 36 గంటలు మూట కట్టాలని, ఇలా చేయడం వల్ల విత్తనాలు త్వరగా, సమానంగా మొలకెత్తుతాయని పేర్కొన్నారు. మొలక వచ్చిన విత్తనాలను సెంటుకు 5 కిలోల చొప్పున నారుమడిలో సమానంగా చల్లాలని సూచించారు. నారుమడిలో పలుచగా నీరు నిల్వ ఉండేలా నిర్వహిస్తే నారు ఆరోగ్యంగా పెరిగి, సరైన సమయంలో నాటేందుకు అనుకూలంగా తయారవుతుందని తెలిపారు. నారు దశలో సరైన సంరక్షణ చేపడితే పంట ప్రారంభం నుంచే మంచి ఎదుగుదల ఉండి, దిగుబడి పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి నారుమడిని సిద్ధం చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు కోరారు. అలాగే పంట ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సాంకేతిక సలహాలను వినియోగించుకోవాలని సూచించారు.

## కౌదు పీరీల మండపాన్ని సందర్శించిన కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్,జూలై 5,ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచలో ఇటీవల ఏర్పాటు చేసిన కౌదు పీరీల మండపాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్,మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు,ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సామాజిక సామరస్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొండం వెంకన్న, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ కరీం, షేక్ ఖజామియా,షేక్ నిజాముద్దీన్, షేక్



యాకుబ్,షేక్ అజ్మత్ అలీ, షేక్ నసీర్, షేక్ గుంషావలీ,షేక్ జాకీర్, షేక్ యాకుబ్ అలీ,షేక్ బషీర్,షేక్ సాజిద్,షేక్ యాసిన్,షేక్ పాసి,షేక్ బల్లు,సోను,జమీర్,సమీర్ చోటు, షాహిద్,సమీర్ హుస్సేన్,షేక్ షహనుద్దీన్,షేక్ షకీల్,వనమా చినబాబు,చిన్న పండు,యాటా నాని,బొందిల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 12న జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**- జనసేన కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలి...**

**కొత్తగూడెం టౌన్, జులై 5 ప్రభాతవార్త:** జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ నెల 12న కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మిర్యాల రామకృష్ణ తెలిపారు. ఆదివారం జీఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జనసేన కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో



పలువురు జనసేన పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. అనంతరం ఆత్మీయ సమావేశానికి సంబంధించిన ప్రచార పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు రాము యాదవ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు సాజిద్, యువజన నాయకులు పుదారి శ్యామ్, శ్యామ్, చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్ బాబు, పాల్వంచ మండల ఇన్‌చార్జ్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు సర్ ప్రక్రియలో భాగస్వామి కావాలి: కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్,జూలై 5,ప్రభాతవార్త:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి అయి తమ ఓటు హక్కును పరిరక్షి ంచుకోవాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఆదివారం పాత పాల్వంచలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని 77,78 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఖిసర్ఖి ప్రక్రియను ఆయన 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలు,బీఎల్ఏలతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిని సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,90 రోజుల పాటు కొనసాగే ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అధికారులు,బీఎల్ఓలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా



బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. బీఎల్ఓలు,బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,బీఎల్ఓలు చందార్కార్, వరుణ్,వార్డు ఆఫీసర్ దామర్ల నరేష్, బీఎల్ఏలు షేక్ ఖాజామియా,మసనం శరత్ కుమార్,బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు గుంతల మరమ్మత్తులు ముమ్మరం

**- ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్,జూలై 5,ప్రభాత వార్త:** పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్,ఎమ్మార్వో కార్యాలయం రహదారిపై ఏర్పడిన గుంతల మరమ్మత్తు పనులు ఆదివారం ముమ్మరంగా కొనసాగాయి.కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ పనులను కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పరిశీలించారు.ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ,రోడ్డు గుంతల వల్ల వాహనదారులు,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో,వేగంగా




పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గ అభివృద్ధి,ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్న ఆయన,నిత్యం అధిక వాహన రద్దీ ఉండే ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్,కార్పొరేటర్ గొర్ల అన్నపూర్ణ, సిపిఐ నాయకులు ఉప్పుశెట్టి సునీల్, ఆలపాటి ప్రసాద్,గొర్ల నరేష్, అంబాడిపూడి నరేంద్ర పాల్గొన్నారు.

## కిన్నెరసాని గురుకుల పాఠశాల విద్యార్థి క్షేమంగా లభ్యం



**పాల్వంచ టౌన్,జూలై 5, ప్రభాతవార్త:** కిన్నెరసాని గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన విద్యార్థి మహేందర్ (13) క్షేమంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.వివరాల ప్రకారం,హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేకపోవడంతో మహేందర్ బయటకు వెళ్లిపోయినట్లు తెలిపాడు.హెయిర్ కటింగ్‌కు వెళ్తానని పాఠశాల సిబ్బందికి చెప్పి బయటకు వచ్చిన అతడు,కొత్తగూడెం నుంచి రైలులో సికింద్రాబాద్‌కు వెళ్లాడు.అయితే తన వద్ద డబ్బులు లేకపోవడంతో అదే రైలులో తిరిగి ప్రయాణించి ఆదివారం ఉదయం సుమారు 5 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు.విద్యార్థి క్షేమంగా లభ్యమైన సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం సంబంధిత అధికారులు విద్యార్థిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.




## పెద్దమ్మగుడికి భక్తుల పోటెత్తిన రద్దీ...

**- అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్**

**పాల్వంచ టౌన్,జూలై 5,ప్రభాతవార్త:**



ఆదివారం సందర్భంగా శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)కి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది.భక్తులు బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు కోరగా,ఆలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.అన్నప్రాశనాలు, వాహన పూజలు,తలనీలాల సమర్పణ,ఒడిబియ్యం,చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించి అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శన క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాదం,మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్‌కుమార్ పర్యవేక్షి ంచారు.అదే రోజు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థాన సంప్రదాయం ప్రకారం అర్చకులు,కార్యనిర్వాహణాధికారి ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి మహాదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎ. విజయ్‌కుమార్,కురవి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్. సత్యనారాయణ,కొత్తగూడెం డివిజన్ పరిశీలకుడు కె.ఆనంద్,భద్రాచలం డివిజన్ పరిశీలకుడు ఈ. వెంకటేశ్వర్లు,అర్చకులు,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐటీ ఖరగ్‌పూర్‌లో కంచర్ల ప్రణవ్‌కు అరుదైన గౌరవం

**- మూడు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు కైవసం**

**పాల్వంచ టౌన్,జూలై 04,ప్రభాతవార్త:** భక్త రామదాసు పదవ తరం వారసులైన కంచర్ల శ్రీనివాసరావు చిన్న కుమారుడు కంచర్ల ప్రణవ్ భారతీయ సాంకేతిక విద్యాసంస్థ ఖరగ్‌పూర్ (ఐఐటీ ఖరగ్‌పూర్)లో విశిష్ట ప్రతిభ కనబరిచి అరుదైన ఘనత సాధించాడు.ఐఐటీ ఖరగ్‌పూర్ 75 ఏళ్ల చరిత్రలో రసాయన ఇంజినీరింగ్ విభాగం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిగా "డైరెక్టర్ స్వర్ణ పతకం" అందుకున్నాడు.అలాగే సంస్థలో అత్యుత్తమ విద్యా ప్రతిభకు ప్రదానం చేసే "డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ స్వర్ణ పతకం" ను కూడా సొంతం చేసుకున్నాడు.అదనంగా తన విభాగంలో ప్రథమ స్థానం సాధించినందుకు విభాగ అత్యుత్తమ ప్రతిభ రజత పతకంను అందుకున్నాడు.ఒకే విద్యార్థి మూడు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధించడం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు,శ్రేయోభిలాషుల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు తన కుమారుడు ప్రణవ్ సాధించిన ఈ విశిష్ట విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# మార్క్సిజమే.. ప్రపంచ మానవాళికి మార్గం...

**- కమ్యూనిస్టులు త్యాగలు మరువలేనివి...**

**- ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిత్య పోరాటం**

**- పల్లెల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి...**

**- శిక్షణ కార్యక్రమం లో పోతినేని దిశ నిర్దేశం**




**చింతకాని ప్రభాతవార్త జూలై 5 :**

మార్క్సిజమే..ప్రపంచ మానవాళికి మార్గమని.. కమ్యూనిస్టులు కార్మిక వర్గ రాజ్యం కోసం పనిచేస్తున్నారని.. నీళ్లలో చేపలాగా కమ్యూనిస్టులు నిత్యం క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు మండల పరిధిలోని నాగలవంచలో వంకాయలపాటి రామయ్య కళ్యాణ మండపం లో సిపిఎం మధిర డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. "పార్టీ నిర్మాణం పని పద్ధతులు" అనే అంశాన్ని పోతినేని సుదర్శన్ రావు బోధించారు. కమ్యూనిస్టు పార్టీకి అత్యంత ప్రధానమైనది నిర్మాణం అన్నారు. పరిస్థితులలోనూ, వర్గాలలోనూ వైవిధ్యం ఉన్నప్పటికీ సంకల్పంలో ఐక్యత కలిగి ఉండటాన్ని నిర్మాణం అంటారు. బిజెపి మతం పేరుతో, టిడిపి తెలుగుజాతి ఆత్మగౌరంతో, టిఆర్ఎస్ ప్రాంతీయతత్వంతో పుట్టాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ కుల, మత, వర్గ రహిత సమాజం కోసం పుట్టిందన్నారు. పరమత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతూ అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ఉండటంవల్లనే బిజెపి బలపడటం లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గ లక్షణం కలిగి ఉంటుందన్నారు. కమ్యూనిస్టులు త్యాగానికి ప్రతిరూపం అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో ఉన్న పార్టీ సభ్యులు అవసరమైతే త్యాగం చేయటానికి సిద్ధంగా ఉంటారన్నారు. కమ్యూనిస్టు పార్టీ పెరగాలన్న, తగ్గాలన్న ఆరు అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. అవి ప్రధానంగా సిద్ధాంతం, నిర్మాణం, ఎత్తుగడలు, ప్రజల్లో పనిచేయటం, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు, ప్రజల్లో చైతన్యం వంటి అంశాలు ఉంటాయన్నారు. సిపిఎం సిద్ధాంతం మార్క్సిజం, లేనినిజం అని తెలిపారు. ప్రపంచంలో పేద ప్రజలు లేని దేశం చైనా అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు వారి వేసే ఎత్తుగడలు విజయం సాధిస్తాయి అన్నారు. కమ్యూనిస్టులు బలంగా లేనప్పుడు వారి వేసే ఎత్తుగడలు విజయం సాధించకపోవచ్చునన్నారు. అంత మాత్రాన కమ్యూనిస్టులు నిరుత్సాహపడవలసిన అవసరం లేదన్నారు. ప్రపంచంలోనే అగ్ర దేశంగా చెప్పుకుంటున్న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో కమ్యూనిస్టు అభ్యర్థి మేయర్ గా విజయం సాధించాడన్నారు. కమ్యూనిస్టులు శత్రువులను సరిగా అంచనా వేయకపోవడం వల్లనే కొన్ని లోపాలు జరుగుతున్నాయి అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలలో ఉంటూ కమ్యూనిస్టు సభ్యులు పనిచేస్తే సిపిఎం బలపడుతుందన్నారు. పార్టీలో యువత సంఖ్య తగ్గిపోతుందని ఆ సంఖ్య పెంచడానికి పార్టీ శ్రేణులు, నాయకులు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయగలిగితే భవిష్యత్తు మనదేనన్నారు. సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో శ్రీరామ్ పేరుతో ట్రస్టు సభ్యులు 200 కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. దీని వెనుక కేంద్రంలోని బిజెపి పెద్దల హస్తం ఉందన్నారు. ఓ భక్తుడు అయోధ్య ప్రారంభ సమయంలో ఐదు కోట్ల రూపాయలతో బంగారు వస్తువుని రాముడికి సమర్పించాడని, కుంభకోణం విషయం వెలుగు చూడటంతో ఆ భక్తుడు అయోధ్యకు వెళ్లి తాను రాముడికి బహుకరించిన బంగారు వస్తువును చూపించమని అడిగితే అయోధ్య ట్రస్టు సభ్యులు చూపించలేదన్నారు. చివరకు ఆ భక్తుడు సమర్పించిన ఐదు కోట్ల రూపాయల బంగారు ఆభరణాన్ని కూడా కాజేసారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగం 390 రోజులు పాటు పోరాటం చేసిందన్నారు. ఈ పోరాటంలో సిపిఎం అనుబంధ రైతు సంఘం ఏఐకేఎస్ కీలక పాత్ర నిర్వహించిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన రైతు నేత తికాయత్ స్పష్టంగా బహిరంగ సభలో చెప్పారన్నారు. పశ్చిమ బెంగాల్లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరప్రదేశ్ లో అమలు చేసిన విధంగానే బుల్ డోజర్ పరిపాలన చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కోల్ కత్తా నగరంలో చిరు వ్యాపారులను బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో నేలమట్టం చేశారన్నారు. దీంతో ఆ నగరంలో పెద్ద ఎత్తున పేద ప్రజలు పోరాటాలు చేస్తూ, సిపిఎం ఆఫీసులకు తరలి వస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం సిపిఎం కు గుండెకాయ లాంటిదన్నారు. మనిషికి గుండె ఎంత ప్రాధాన్యమా సిపిఎంకు శాఖ అంతే ప్రధానమన్నారు. ఆ బాధ్యతను సిపిఎం శ్రేణులు గుర్తించి పార్టీ బలం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ గా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వైస్ ప్రిన్సిపాల్ గా మధిర డివిజన్ కార్యదర్శి సభ్యులు పాపినేని రామ నర్సయ్య వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులకు మధిర నియోజకవర్గ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా విద్యా సంస్కరణలు చేపట్టాలి**

**- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**మధిర జూలై 5 ప్రభాతవార్త :**



ప్రభుత్వ రంగ వ్యవస్థ బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు బలోపేతం చేసి అమలు చేయాలని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన టిఆర్టియు రాష్ట్ర బాధ్యులు షేక్ మదార్ పదవి విరమణ సందర్భంగా మండల పిఆర్టియు శాఖ ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పింగిలి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ..పి ఆర్ సి, పెండింగ్ డి ఎ లు, సిపిఎస్ రద్దు, స్పెషల్ టెట్ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల ను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాట నిలబెట్టుకోవాలని కోరారు. పదవి విరమణ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని ఆ దిశగా ప్రభుత్వ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగఉపాధ్యాయుల నుండి హెల్త్ ప్రీమియం గత రెండు నెలలుగా కట్ చేస్తూ నేటికీ హెల్త్ కార్డులు జారీ చేయకపోవడం శోచనీయమని వెంటనే హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు, పాఠశాలల కుదింపు తదితర కార్యక్రమాలతో విద్యాసంస్కరణలు చేపట్టిందని విద్యాసంస్కరణల విషయంలో.. ఉపాధ్యాయ సంఘం నాయకులను మేధావులను విద్యావేత్తలను భాగస్వామ్యం చేయాలని కోరారు. విద్యా సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలు బలహీన పడకుండా ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. షేక్ మదార్ పి ఆర్ టి యు సంఘం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మంచి పేరు తెచ్చుకున్నారని మధిర ప్రాంతంలో సంఘ ఎదుగుదలలో వారి తోడ్పాటు అభినందనీయమని ఆయనకు ఉద్యోగ విరమణశుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడాపాలుపంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎంఈఓ మురళీ మోహన్ రావుజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావుకృష్ణమోహన్, యలమద్ది వెంకటేశ్వర్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, విజయ్ అమృత కుమార్, రత్న కుమార్ రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వరరావు,రాయల నరసింహారావు, రెబ్బా శ్రీనివాసరావు.. జిల్లా బాధ్యులు రవి కుమార్ కొమ్ము శ్రీనివాసరావు, లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు ..మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్, రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉపాధ్యాయ సంఘ నాయకులుఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిరునోముల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**- గురువులను ఘనంగా సత్కరించిన విద్యార్థులు**

**- పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా సహకరించాలని నిర్ణయం**

**- వివిధ స్థాయిలలో స్థిరపడ్డ 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థులు**

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చిరునోముల ఉన్నత పాఠశాలలో 1984 85 10వ తరగతి బ్యాచ్ 42 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక జరిగింది.19 84 1985 బ్యాచ్ విద్యార్థులలో దాదాపు అందరూ వివిధ ఉన్నత స్థాయిలలోనే స్థిరపడ్డారు. ఈ అపూర్వ విద్యార్థుల కలయికు చిరునోముల గ్రామానికి చెందిన మర్రి స్వామి దాసు వాసిరెడ్డి జగదీష్ పట్టా వెంకటేశ్వర్లు గూడ నరసయ్య శాస్త్రి చావా దేవేందర్ అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన చేసిన గురువులు సీతారామదాసు వాసిరెడ్డి సీతారామయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ రుణాన్ని పూర్వ విద్యార్థులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను ప్రస్తుత పరిస్థితులను పంచుకున్నారు. కుటుంబ సభ్యులతో సహా ఈ పూర్వ విద్యార్థుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకరికొకరు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు నేర్చుకుంటూ ఆనందంతో పునికిపోయారు. ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్నారు. రోజంతా అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణం లో కాలం గడిపారు. 42 ఏళ్ల క్రితం ఎవరి దారిన వారు వెళ్లిపోయిన విద్యార్థులు 42 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడంతో వారి ఉత్సాహం, ఆనందం అవదలు దాటిపోయాయి. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వారు కూడా ఉండటం విశేషం. ఈ విధంగా పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు కౌగిలించుకుంటూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా కూడా సహకరించాలని నిర్ణయించారు. అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కూడా నిర్ణయించారు. పాఠశాల అభివృద్ధికి తమ శక్తి మేరకు అన్ని రకాలుగా సహకరించాలని నిర్ణయించడం విశేషం.ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. వీరిలో కొంతమంది వ్యాపార రంగంలో ఉన్నత స్థానంలో స్థిరపడగా మరికొంతమంది ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఓ ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ఉన్నారు. మిగిలిన వారందరూ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మర్రి స్వామిదాసు, వాసిరెడ్డి జగదీష్, సి రవికుమార్, గూడ నరసయ్య శాస్త్రి పట్టా వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, చావ దేవేందర్ శాఖమూరి జ్యోతి, తేళ్ల కృష్ణ ప్రసాద్, వేపచేదు ఉపేందర్, గుడిమల్ల పుల్లారావు, తన్నీరు నవీన్, తోటకూర బసవయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. చిరునోముల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ కార్యదర్శి శాఖమూరి శ్రీరామ్, సర్పంచ్ అనుమోలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కొరకు మంత్రికి వినతి

**కల్లూరు, జులై 05, ప్రభాతవార్త:** కల్లూరు లోని మున్సిపాలిటీ కార్మికులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆదివారం మున్సిపాలిటీ అభివృద్ధికి శంకుస్థాపనలు కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా మున్సిపాలిటీ కార్మికులు కు గత 9 నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని వేతనాలు అందించి మా ఆకలి మంటలను తీర్చాలని కోరుతూ మంత్రికి ప్రాధేయపడ్డారు కుటుంబ భారంతో జీవనం ముందుకు సాగటం కష్టంగా ఉందని నిత్యవసరాలు తీర్చేందుకు అప్పుల భారంతో పిల్లలు చదువులు స్కూల్ ఫీజులు నిత్యవసరాలతో పాటు అనేక అవసరాలను తీర్చుకునేందుకు అప్పుల భారంతో అష్ట కష్టాలు పడుతూ ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి మొరపెట్టుకున్నారు. త్వరలో మీ వేతనాలను అందిస్తామని ఆందోళన చెందవద్దని వారికి తెలిపారు. గతంలో ఆందోళనలు చేస్తే నెల రోజుల్లో పూర్తిస్థాయిలో ఇస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు తెలిపారని అయినా వేతనాలు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపాలిటీ సంఘం నాయకులు వజ్జేర్మియా ప్రకాష్ చిన్న ,అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# జాతి ఐక్యత కోసమే జేఏసీ

- అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా
- బంజారా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతా
- బంజారా జేఏసీ చైర్మన్ వీరు నాయక్‌తో "వార్త"

**ప్రతినిధి, మాటా మంతి**



**కొత్తగూడెం, జులై 5 ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం మరింత వేగంగా దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో బంజారా ప్రజలను ఐక్యం చేసి వారికి పూర్తి అవగాహన కల్పించి, విద్య, వ్యాపార, వాణిజ్య, ఉపాధి, రంగాల్లో వారు నిలదొక్కుకునేలా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ... బంజారా సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడి ముందు తరాలకు అందించాలని కృత నిశ్చయంతో బంజారా సంఘాల జేఏసీని ఏర్పాటు చేయడం జరిగిందని నూతన చైర్మన్ బానోత్ వీరు నాయక్ స్పష్టం చేశారు. ఆదివారం "ప్రభాతవార్త" ప్రతినిధితో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. రాజకీయాలకు అతీతంగా బంజారా కుల విద్యార్థి యువజన రైతు ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘాలన్నీ కలుపుకొని సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ కలిసి వచ్చే వారితో ముందుకు సాగడమే ప్రధాన లక్ష్యంగా తాము పనిచేస్తామని అన్నారు.

**ప్రభాతవార్త ప్రతినిధి: జేఏసీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. మీ తొలి ప్రాధాన్యత ఏమిటి?**

**జేఏసీ చైర్మన్:** అందరిని ఐక్యత చేయడం. బంజారాల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తాను. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరానికి, ప్రభుత్వం నుంచి బంజారాలకు రావలసిన కావలసిన వాటి కోసం పాటుపడతాను.

**ప్రభాతవార్త: జేఏసీ ఏర్పాటుకు ముఖ్య ఉద్దేశం..**

జేఏసీ చైర్మన్: విద్యార్థి యువజన కుల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అని చాలానే ఉన్నాయి. అయితే అన్ని సంఘాలు ఉన్న సరైన టీం వర్క్ లేదు. అందుకోసమే అన్ని సంఘాలను కలుపుతూ జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని సంఘాల సపోర్ట్ తో మనకు కావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడే ఒక వేదికగా నిలుస్తుంది. సమస్యల పరిష్కారానికి అందరూ ఏకతాటి పై కి వచ్చి అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి జేఏసీ తోడ్పడుతుంది.

**ప్రభాతవార్త: బంజారా సమాజం ఎదుర్కొంటున్న మూడు ప్రధాన సమస్యలు ఏంటి.. అందులో జేఏసీ పాత్ర**

**జేఏసీ చైర్మన్:** బంజారా సమాజం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది అయితే ప్రధానంగా 370 జీవో తీసివేయడం గిరిజన ఉద్యోగులకు పదోన్నతుల్లో అవకాశం ఇవ్వకపోవడం, మరి ముఖ్యంగా1/70 యాక్టర్ రద్దు చేయాలని చాలామంది సుప్రీంకోర్టులో కేసు వేశారు. గిరిజన సంఘాలు మొదలుకొని జేఏసీ వరకు ఈ సమస్యలపై కచ్చితంగా పోరాడుతాం. బంజారా సమాజ్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంలో వెనుకబడి ఉన్నాము.

**ప్రభాతవార్త: జిల్లాలోని పరిశ్రమల్లో బంజారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మీ పాత్ర**

**జేఏసీ చైర్మన్:** ఇప్పుడున్న పరిస్థితుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను పరిశ్రమలో 25 వరకు కూడా బంజారా లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. స్థానిక యువతకు ఔట్సోర్సింగ్ విధానంలో ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తాం. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు న్యాయం జరిగేలా పోరాడుతాం.

**ప్రభాతవార్త: బంజారా సంఘాలను ఎలా కలుపుకుని వెళ్తారు...**

**జేఏసీ చైర్మన్:** బంజారా సమాజంలో ఎన్నో సంఘాలు ఉన్నాయి అయితే కొన్ని సంఘాల్లో సరైన నాయకత్వం లేదు. సంఘాలు పెట్టుకోవడం కాదు సరైన విధంగా పనిచేయాల్సిన బాధ్యత ఉంది గతంలో ప్రభుత్వ టీచర్ జెఎస్సి ఏర్పాటు చేశారు కానీ అది సరిగా నడవలేదు. జాతి సమైక్యత కోసం బంజారా సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసమే ఈ జేఏసీని ఏర్పాటు చేశాము అన్ని సంఘాల మద్దతుతోనే పనిచేస్తున్నాం. కలిసొచ్చే వారితో కచ్చితంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము.

**ప్రభాతవార్త: ఏడాదిలోపు మీరు దృష్టి సారించే ప్రధాన అంశాలు**

**జేఏసీ చైర్మన్:** బంజారా సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నాం. బంజారా కులదైవాల ఆలయాలు, బంజారా కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి పాటుపడతా. ఇప్పటికే ఉన్నతాధికారులను కలిసి విన్నవించడం జరిగింది. నిరంతరం బంజారా సమాజ శ్రేయస్సు కోసమే పని చేస్తాను.

**ప్రభాతవార్త: బంజారా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో మీ పాత్ర**

**జేఏసీ చైర్మన్:** బంజారా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో జేఏసీ ముఖ్యపాత్ర పోషిస్తుంది ఆనవాయితీగా వస్తున్న బంజారా పండుగలను ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి గ్రామంలో ఒకేరోజు జరుపుకునేలా ఇప్పటికే కార్యాచరణ రూపొందించాం. తీజ్ పండుగ గురించి అందరికీ తెలిసేలా జిల్లా కేంద్రంలో ఈసారి అట్టహాసంగా జేఏసీ ఆధ్వర్యంలో జరిపేలా ప్లాన్ చేస్తున్నాం. దీని ద్వారా గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కేవలం తండాకి పరిమితం కాదు పట్టణాల వారు కూడా ఆచరిస్తున్నారని ఒక సందేశం అందరికీ తెలుస్తుంది.

**ప్రభాతవార్త: వరదల సమయంలో జేఏసీ ఎలాంటి పాత్ర పోషిస్తుంది**

**జేఏసీ చైర్మన్:** కచ్చితంగా అభ్యర్థుల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు జేఏసీ ముందుంటుంది. తండాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుతోపాటు చదువుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. బంజారా సమాజంలోని నిరుపేదలు ఆరోగ్యపరంగా లేదా ఉన్నత చదువుల కోసం ఇబ్బందులు పడితే జేఏసీ తరఫున ఆర్థిక సహకారమాందించేందుకు సిద్ధంగా ఉన్నాము.

**ప్రభాతవార్త: రాజకీయ ప్రయోజనం కోసమే జేఏసీ ఏర్పాటు చేశారా..?**

**జేఏసీ చైర్మన్:** జేఏసీ అంటే రాజకీయ ప్రయోజనం కోసం ఏర్పాటు చేసింది కాదు ఏ పార్టీకి సంబంధం లేదు కేవలం బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే జేఏసీ ఏర్పాటు అయింది ప్రస్తుత సమాజంలో ప్రపంచం అత్యంత వేగంగా దూసుకుపోతున్న తరుణంలో బంజారా లు వెనుకబడి ఉన్నారని గుర్తించి వారిని ఏకం చేసి అన్ని విషయాలపై అవగాహన కల్పించి అన్ని రంగాల్లో బంజారాలను దత్తాచాటేలా సర్వ చూపడానికి జేఏసీ వేదిక కానుంది.

**ప్రభాత వార్త: వీరు నాయక్ అంటే భయమా..? భరోసానా..?**

**జేఏసీ చైర్మన్:** జేఏసీ చైర్మన్ వీరు నాయక్ అంటే బంజారా సమాజానికి కచ్చితంగా భరోసాగానే ఉంటాను. 2017లో కూడా అన్ని పార్టీలు అన్ని సంఘాలు ఉద్యోగ సంఘాలన్నీ కలిసి ఏకగ్రీవంగా నన్ను జేఏసీ చైర్మన్గా ఎన్నుకున్నారు అప్పుడు బంజారాలకు జరుగుతున్న అన్యాయంపై లక్ష మందితో కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇప్పటికీ చాలామంది అనేక సమస్యలతో సంప్రదిస్తే సామరస్యంగా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాను. తాను చేస్తున్న మంచిని చెప్పుకోవడం కంటే మేలులు పొందిన వారు సంతోషంగా ఉంటే చాలు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 5 ప్రభాతవార్త: సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ వీరు నాయక్‌కు జర్నలిస్టుల సన్మానం

**లక్ష్మీదేవిపల్లి, జులై 5 ప్రభాతవార్త:**



బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్‌గా రెండవసారి ఎన్నికైన జర్నలిస్ట్ బానోత్ వీరు నాయక్‌ను యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. లక్షీ మ్దేవిపల్లి మండలంలోని సాయిరామా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరూ నాయక్‌ను పూలదండలు, శాలువాలతో సత్కరించిన అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ నిబద్దతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను తన కలం ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి వీరూనాయక్ అని కొనియాడారు. జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే తన వర్గం అభ్యున్నతికోసం నిరంతరం శ్రమిస్తూ అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. జిల్లాలో బంజారాలను పార్టీలకతీతంగా ఐక్యం చేస్తూ ఏకతాటిపైకి తీసుకువచ్చి హక్కుల సాధనకై పోరాడుతున్నారన్నారు. వీరూనాయక్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం సన్మాన గ్రహీత వీరునాయక్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి చేరడంలో తోటి జర్నలిస్టుల సహకారం ఎంతో ఉందని, అటు బంజారాల హక్కులపై పోరాడుతూనే జర్నలిస్టుగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు కల్లోజి శ్రీనివాస్, నాగాచారి, తారక రామారావు, వట్టికొండ రవి, శంకర్, భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, పొట్టబత్తిని రాము, మురళి, బాబు, ఆదాబ్ శ్రీనివాస్, శ్యామ్, దశరథ్ రజువా, అఫ్జల్, ఇంగ్లీష్ మీడియా బాలు, గుగులోత్ చందర్, సోషల్ మీడియా ఆర్గనైజర్ వినోద్, దుర్గ, రవి, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె. బాలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే వరకు పోరాటాలు ఆగవు

- చలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాను జయప్రదం చేయండి

**కొత్తగూడెం టౌన్, జులై 5 ప్రభాతవార్త:** ఇల్లు, ఇంటి స్థలం కోసం నిరుపేదలంతా ఏకమై రాష్ట్ర రాజధానికి దండుగా కదలాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు పోరాటాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం, పేదల ఇండ్ల కూల్చివేతలు నిరసనగా అదేవిధంగా పెదాలు నిర్మించుకున్న ఇండ్లకు విద్యుత్ సౌకర్యంతోపాటు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద సోమవారం నిర్వహించ తలపెట్టిన ఖచలో హైదరాబాద్ఖి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర

- మోడీ బిజెపి మాలల పట్ల చిన్నచూపు తగదు
- 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు
- ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టం చేయాలి
- విలేకరుల సమావేశంలో మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్



**ఖమ్మం జూలై 5, ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచి వేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు. మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు. తప్ప జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం,కామా ప్రభాకర్, అమ్మదాల ఉపేంద్ర కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కి మల్లెమడుగు విద్యార్థినీలు ఎంపిక

**ఖమ్మం అర్బన్,జూలై 5(ప్రభాతవార్త):**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కి మల్లెమడుగు విద్యార్థినీలు ఎంపిక అయ్యారని పి డి కృష్ణయ్య తెలిపారు.ఆదివారం సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్షిప్ సెలక్షన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థినిలు ఎస్కే సుహానా అండర్12 ఇయర్స్ లాంగ్ జంప్, జి నందిని అండర్14 ఇయర్స్ ట్రైత్లిన్ విభాగాలలో జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచి జులై 12న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్ కే సువాన గత సంవత్సరం అండర్ టెన్ ఇయర్స్ లాంగ్ జంప్ లో



రాష్ట్రస్థాయికి ఎంపికైందని జి నందిని అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైందని వారు తెలియజేశారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సుహానా నందినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి గ్రామ పెద్దలు నూకారపు వెంకటేశ్వరరావు, భోజర్ల సూర్యం, మనోజ్, పాఠశాల పిడి తదితరులు ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్ కాలంలో జాతీయస్థాయికి ఎదగాలని కోరారు.

# ఖమ్మం పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాం

- నేడు భద్రాచలంలో జరిగే ఆదివాసి సమావేశానికి హాజరు కానున్న కుసుమ

**ఖమ్మం జూలై 5, ప్రభాతవార్త:**



ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాం ఆదివారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆమెను సాధారపూర్వకంగా ఆహ్వానించారు. ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాం నేడు భద్రాచలంలో జరిగే ఆదివాసి సమావేశానికి హాజరుకానున్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సాధరస్వాగతం పలికి కండువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ



అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కుసుమ థాయ్ అలాం కు అభినందనలు తెలిపి, డిల్లీ నుండి భద్రాచలం లో ఆదివాసి సమావేశానికి హాజరు కావడం అభినందనీయమని , ఖమ్మం జిల్లా లో ఆదివాసి కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కిలారు అనిల్ కుమార్,మూడుముంతల గంగరాజు యాదవ్ లు పాల్గొన్నారు.





## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ షేక్ సిద్దిక్

**రఘునాథపాలెం, ప్రభాతవార్త జూన్ 5:**



మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారి దీవెనలతో పువ్వాడ నగర్ నగర్ గ్రామానికి విస్తృతంగా రోడ్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఒకటో వార్డులో సీసీ రోడ్లకు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ గారు మాట్లాడుతు రానున్న కాలం లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు దీవెనలతో గ్రామం అంత సీసీ రోడ్లు నిర్మిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబెర్స్ కొమ్ము రాంబాబు, శ్రీదేవి, గ్రామ పెద్దలు వడ్లకుంట శివ, కర్నె రాములు, నూతన్ ప్రసాద్, ఇస్మాయిల్, జరీన, జనార్దన్,సూరబోయిన వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కొరకు స్థానిక సంస్థలను బలోపేతం చేద్దాం.

- తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి, పుసులూరి నరేందర్

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 5:**

గ్రామీణ అభివృద్ధి కోసం గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కొరకు 7374 రాజ్యాంగ సవరణ ద్వారా 243 జి ఆర్టికల్ లో 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాల అమలు కొరకు మూడు దశాబ్దాల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్న మన జాతీయ అధ్యక్షులు ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో పంచాయతీరాజ్ ఛాంబర్ పనిచేస్తున్న విషయం మీ అందరికీ విధితమే అని నరేంద్ర తెలియజేశారు. గ్రామీణ అభివృద్ధికి నిధులు, విధులు, అధికారాల కొరకు వాటి అమలు సాధన కొరకై సర్పంచులకు, ఎంపీటీసీలకు ఎల్లవేళలా పంచాయతీరాజ్ ఛాంబర్ మీకు వెన్నంటి ఉంటుందని తెలియజేశారు ఇందుకుగాను తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ సదస్సు జులై 7 మంగళవారం ఉదయం 10 గంటలకు కే ఎల్ సి ఖమ్మం నందు జరుగుతుందని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ సమావేశం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామని ముఖ్య అతిథిగా జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ చింపుల సత్యనారాయణ రెడ్డి, తెలంగాణ ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి బిరుదు ప్రతాపరెడ్డి, తెలంగాణ రాష్ట్ర నాయకులు అశోక్ రావు, పురుషోత్తం రెడ్డి, శ్రీశైల యాదవ్, వెంకట్, ముల్లంగి రామకృష్ణారెడ్డి, శ్రీకాకుళం రామకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ సర్పంచల అధ్యక్షురాలు వాణిపల్లి లక్ష్మి ృ ముత్యాల రావు, ముని రెడ్డి, కడప సుబ్బారాయమ్మ, తిరుపతి ధనుంజయ్, చిత్తూరు రాష్ట్ర నాయకులు బెల్లం శ్రీను, బర్లేనారాయణరావు, సామినేని హరిప్రసాద్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ స్థానిక కాంట్రాక్టర్ల ఉపాధిని కాపాడాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) లో వివిధ డివిజన్‌లలో నిర్వహిస్తున్న కాంట్రాక్టు పనులను ఖిసిమిలర్ వర్క్స్ మెర్జ్‌ఖి పేరుతో కార్పొరేటీకరణ చేసి పెద్ద సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను జెన్కో యాజమాన్యం విరమించుకోవాలని కోరుతూ భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. బీటీపీఎస్ ఏర్పాటైన నాటి నుంచి భూములు కోల్పోయి, కాలుష్యాన్ని భరిస్తూ ప్లాంట్ అభివృద్ధిలో స్థానికులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం సివిల్ మెయింటెనెన్స్‌కు సంబంధించిన నాన్‌టెక్నికల్ పనులను ఒకే ప్యాకేజీగా విలీనం చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే స్థానిక కాంట్రాక్టర్లు, కార్మికుల



జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లుగా ఈ పనులపైనే సుమారు 40 మంది స్థానిక కాంట్రాక్టర్లు, 1,200 మంది కార్మికులు ప్రత్యక్షంగా, మరో 1,000 కుటుంబాలు పరోక్షంగా ఉపాధి పొందుతున్నాయని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ సమస్యను ప్రభుత్వం, జెన్కో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి స్థానికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాంట్రాక్టర్లు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పాఠశాల సామగ్రి పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 5:** ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరులోని గ్రేస్ మిషన్ స్కూల్‌లో విద్యార్థులకు పాఠశాల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మణుగూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాటి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పేద పిల్లల విద్యాభివృద్ధి కోసం సంస్థ గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, భవిష్యత్తులోనూ వీటిని కొనసాగిస్తామని సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్




సర్వీస్ సొసైటీ ప్రతి నిధులు జాకబ్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, ఇన్‌చార్జ్ పుల్లయ్య, స్వామి, పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- ఏఈ వేణుగోపాల్**

పినపాక, ప్రభాతవార్త, జులై 05:



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ మండల పరిధిలోని జానంపేట అగ్రికల్చర్ ఫీడర్ లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భూపతిరావుపేట,జానంపేట, కొత్తగుంపు గ్రామాల వ్యవసాయ విద్యుత్ సరఫరాను సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేస్తామన్నారు. రైతులు,విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎన్‌ఎఫ్‌ఏఈఈ 8 వ అఖిల భారత మహాసభలు ప్రారంభం

**- దేశవ్యాప్త కార్మిక సంఘాల జాతీయ, రాష్ట్ర నేతలు హాజరు**

**- పాత పెన్షన్ పునరుద్ధరణ, 8వ పే కమిషన్ సాధనే లక్ష్యంగా తీర్మానాలు**

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్**

అశ్వాపురం ప్రభాతవార్త, జూలై 05;

అణుశక్తి విభాగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, మరియు సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎంప్లాయిస్ 8వ అఖిల భారత మహాసభలు ఆదివారం అశ్వాపురం మండల పరిధిలోని హెవీ వాటర్ ప్లాంట్ గౌతమి నగర్ కాలనీలోని తరంగిణి ఫంక్షన్ హాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, రిసెప్షన్ కమిటీ చైర్మన్ కామ్రేడ్ గడ్డం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్త కార్మిక సంఘాల అగ్రనేతలు, వక్తలు ముఖ్య అతిథులుగా హాజరై కార్మిక శంఖారావాన్ని పూరించారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ జాతీయ మహాసభల ప్రారంభోత్సవ సదస్సులో సి ఓ సి జనరల్ సెక్రెటరీ వెంకటేశం, సీఐటీయూ రాజస్థాన్ ప్రతినిధి మరియు ఎన్‌ఎఫ్‌ఏఈఈ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ రవీంద్ర శుక్లా, ఎన్‌ఎఫ్‌ఏఈఆర్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ కే.వీ. జయరాజ్, ఎన్‌ఎఫ్‌ఏఈఈ సెక్రటరీ జనరల్ కామ్రేడ్ ఏ. శ్రీధరన్ లు పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఏ. జలీల్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎం.కే. బోసు, ఏఐటీయూసీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ కామ్రేడ్ సింగు నరసింహారావు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కామ్రేడ్ పాలడుగు భాస్కర్, సీసీజీఈడబ్ల్యూ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఏ. అజీజ్, మరియు బీఎమ్ఎస్ ప్రతినిధి



పెంతి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు ముఖ్య వక్తలుగా హాజరై కార్మిక హక్కులపై గళమెత్తారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభలు ఉద్యోగుల భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. గతంలో 2007లో ఇక్కడ సదస్సు జరగ్గా, మళ్లీ సుదీర్ఘ విరామం తర్వాత 2026లో మణుగూరు ప్లాంట్ పరిధిలో ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. సమగ్ర చర్చల అనంతరం అణుశక్తి విభాగ ఉద్యోగుల సమస్యలపై కార్మిక నేతలు సభలో పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు: నూతన పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. అలాగే, విభాగంలోని సి.పి.ఎఫ్ హోల్డర్లందరినీ పూర్తిస్థాయి పెన్షన్ స్కీమ్ పరిధిలోకి మార్చాలి. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి. కోవిడ్ అనంతర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బందికి అందాల్సిన ఆధునిక వైద్య సౌకర్యాలు, నివాస గృహాల కల్పన మరియు ఉద్యోగ భద్రతను మెరుగుపరచాలి. మణుగూరు భారజల కర్మాగారం ఉత్పాదక సామర్థ్య విస్తరణతో పాటు, కొత్త యూనిట్ల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.




**- కార్మికులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే పాయం, ఎంపీ బలరాం నాయక్**

ఈ మహాసభల ప్రత్యేక సదస్సుకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు విచ్చేసి అణుశక్తి కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశ ప్రగతిలో అణుశక్తి రంగ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని, వారి హక్కుల పరిరక్షణకు ఎన్‌ఎఫ్‌ఏఈఈ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం, అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను, ముఖ్యంగా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని ఎంపీ బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ పోరిక బలరాం నాయక్ సానుకూలంగా స్పందిస్తూ.. ఎమ్మెల్యే పాయం ప్రస్తావించిన ప్లాంట్ స్థానిక సమస్యలతో పాటు, అణుశక్తి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను 8వ పే కమిషన్, పాత పెన్షన్ పునరుద్ధరణ తాను కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రిసెప్షన్ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ కూరపాటి శ్రీనివాసరావు, కోకన్వీనర్ కే. విష్ణువర్ధన రాజు, ఫెడరేషన్ ప్రతినిధులు పోతురాజు శ్రీనివాసరావు, మోహన్ బాబు, రాయల రాజేష్, ఎస్.కే. హుస్సేన్ మరియు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ అణుశక్తి కేంద్రాల నుండి వచ్చిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్, రవిలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులుగా ఎన్నికైన కురం రవి ముదిరాజ్ ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వె ం క టే శ్వ ర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, పార్టీ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన నాయకులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతంపై కీలక సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:

మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదుపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. భద్రాద్రి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, దిండిగల రాజేందర్, తీళిళీ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావులు సమావేశం లో పాల్గొని పార్టీ నాయకులతో కలిసి ఎస్ఐఆర్, పార్టీ సభ్యత్వ నమోదు, ఓటరు నమోదు కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు, నాయకులు ప్రతి ఒక్కరూ స్వయంగా దగ్గరుండి ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెంకు కార్మికుల సంఘం టీయూసీఐలో విలీనం

**ఇల్లందు అర్బన్ జూలై 5, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలంలోని ముకుందాపురం క్యాంపు సెంటర్‌లో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన పెంకు కర్మాగారాల్లో పనిచేస్తున్న సుమారు 100 మంది కార్మికులు తెలంగాణ పెంకు కార్మికుల సంఘాన్ని వీడి టీయూసీఐలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పాయం చిన్న చంద్రన్న, కొత్తపల్లి రవి, షేక్ యాకూబ్ షావలి తదితరులు కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం అమరుడు ముక్తార్ పాషా జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక నియమావళిని వెంటనే రద్దు



చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం వాటిని రాష్ట్రంలో అమలు చేయవద్దని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక, రైతు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, పెంకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వార్డు కమిటీల పాత్ర కీలకం

**ఇల్లందు అర్బన్, జూలై5, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా వార్డు కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొళ్ళ సూర్యం అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో వార్డు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డులో నెలకొనే





సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వాటి ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కౌన్సిలర్ జాఫర్, సహనామినేటెడ్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పత్రె స్వర్ణలత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మహిళా నాయకురాలు పెద్దబోయిన శ్వేత, కాంగ్రెస్ నాయకులు మహబూబ్, లక్ష్మీ ్మనారాయణ, ఆలేటి చిన్ని, ఝాన్సీ, సతీష్ కుమార్ పాసి, మాదాసు సుమన్, పొట్ల శ్రీను, చైతన్య, గంటాడి విజయ్, భరత్, ప్రసాద్, నాయిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు పార్టీ శ్రేణులు కృషి చేయాలి

**- బానోత్ హరిప్రియ నాయక్**

**ఇల్లందు, జూలై 5, ప్రభాతవార్త:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పార్టీ తరఫున నియమితులైన బూత్ స్థాయి ప్రతినిధులు సైనికుల్లా పనిచేస్తూ ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు చెందిన బూత్ స్థాయి ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొని అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగేందుకు, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణలు పారదర్శకంగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళల ఓట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏ ఒక్క అర్హుడూ ఓటు





హక్కు కోల్పోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి తన పరిధిలోని ఓటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి, బూత్ స్థాయి అధికారులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ, జిల్లా నాయకుడు లక్కినేని సురేందర్‌రావు, పట్టణ సీనియర్ నాయకుడు జేకే శ్రీను, పట్టణ నాయకులు పాబోలు కిరణ్, నెమలి ధనలక్ష్మి ్మ, తోట లలిత శారద, కొక్కు సరితతో పాటు 24 వార్డుల బూత్ స్థాయి ప్రతినిధులు, యువజన, సామాజిక మాధ్యమ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి సంబరాల్లో ఎమ్మెల్యే కనకయ్య

**ఇల్లందు, జులై 5, ప్రభాతవార్త:**

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు మండలం బాలాజీనగర్ గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ నిర్మల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తవడంతో ఆదివారం ఆమె ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో సొంతింటి కోసం ఎదురు చూసిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆశలను నెరవేరుస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రజల





సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మండల రామమహేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, సర్పంచుల సంఘం మండల గౌరవ అధ్యక్షురాలు, బాలాజీనగర్ సర్పంచ్ పాయం స్వాతి, సర్పంచులు వల్లాల మంగమ్మ, పాయం లలిత, నాయకులు పాయం కృష్ణప్రసాద్, కాకటి భార్గవ్, బండి ఆనంద్, దండుగుల శివతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అధికారుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

**ఇల్లందు అర్బన్, జూలై 5, ప్రభాతవార్త:**





సింగరేణి ఇల్లందు ఏరియాలో అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు, ఎస్టేట్ జనరల్ మేనేజర్ లక్ష్మీ ్మపతి గౌడ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొంటున్న అధికారులకు సంఘీభావం ప్రకటించారు. ఏడో రోజు దీక్షలో అజ్మీర తుకారం (డీజీఎం-పర్సనల్), ఎం. దేవేందర్ నాయక్ (ఈఈ-ఈ ఎం), ఎస్. శ్రీనివాస్ (సర్వే ఆఫీసర్, జేకే ఓసీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ, అధికారుల న్యాయమైన డిమాండ్లైన పీఆర్‌పీ, పే స్కేల్ తదితర అంశాల పరిష్కారం కోసం అధికారులు ఐక్యంగా ఉద్యమిస్తున్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల అధికారులు ఈ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్నారని, ఇల్లందు అధికారులు క్రమశిక్షణతో, ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని, వారి సమస్యలను యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య కూడా దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులను పరామర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లు త్వరలోనే పరిష్కారం కావాలని ఆకాంక్షిస్తూ, శాంతియుతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న అధికారులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సంఘం నాయకులు పాల్గొని దీక్షలో ఉన్న అధికారులకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. అధికారుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం త్వరిత నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

# కొత్త మెనూ ప్రకారం మెస్ చార్జీలు పెంచాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన మెస్ చార్జీలను పెంచాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వర్కర్లకు రూ.10,000 గౌరవ వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరు శ్రామిక భవన్‌లో ఎన్. శైలజ అధ్యక్షతన మిడ్ డే మిల్స్ వర్కర్ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.10వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి, మూడేళ్లు గడుస్తున్నా జీతాలు పెంచలేదని విమర్శించారు. విద్యార్థులకు రాగిమాల్ట్, కోడిగుడ్లు, కిచిడీతో కూడిన కొత్త మెనూ అమలు చేయాలని చెబుతున్న ప్రభుత్వం విద్యార్థికిచ్చే రూ.6.40 పైసలు (ప్రాథమిక), రూ.10.70 పైసలు (ఉన్నత పాఠశాల) బడ్జెట్‌ను మాత్రం పెంచలేదన్నారు. దీనివల్ల వర్కర్లుఅప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్కర్లకు ఉచిత గ్యాస్, వంటపాత్రలు, సరుకులు ప్రభుత్వమే నేరుగా అందించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్కే బేగం, మునెమ్మ, సరిత, సరోజిని, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు సవరణ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొనాలి

దమ్మపేట, జూలై 5 (ప్రభాతవార్త): దేశవ్యాప్తంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ జరుగుతున్న క్రమంలో టిడిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ప్రత్యేక సమావేశంలో మండల



అధ్యక్షుడు ఎండి వలీపాషా, తెలుగురైతు నాయకులు గద్దిపాటి సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లెల గాంధీలు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించాలి లేకపోతే ఓట్లు రాని పక్షంలో ఓటర్లు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఓటు హక్కు సరి చేసుకోవాలి లేకపోతే ఓటు హక్కు కోల్పోతారు ఈ అవకాశం మళ్ళీ వస్తుందో రాదో తెలియదు కాబట్టి పూర్తి బాధ్యతను అధికారులపై పెట్టకుండా ప్రజలు ప్రతి ఓటరు తమ వంతు బాధ్యతగా ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొని ఓటును కాపాడుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో శరమళ్ళ శ్రీనివాసరావు, సరమళ్ల రాజా, వల్లెల గాంధీ, పానుగంటి రామారావు, చత్రపు ప్రసాదు, అల్లాడి అప్పారావు, భోగి సత్యం, చెర్ర ధర్మారావు, యలమాటి బాబ్జీ సజ్జ రాంబాబు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కాక భూపతి ఆశయాలను కొనసాగిద్దాం: గోకినపల్లి ప్రభాకర్

అశ్వారావుపేట రూరల్, జూలై 5 (ప్రభాతవార్త): మండలంలోని గాండ్రాల గ్రామానికి చెందిన సిపిఐఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకుడు కామ్రేడ్ కాక భూపతి అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ క్రమంలో ఆదివారం గ్రామంలో ధర్మల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో మాస్ లైన్ జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కాక భూపతి 1980 నుండి సుమారు 46 ఏళ్ల పాటు పార్టీలో అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. ఉమ్మడి నందిపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జరిగిన పోడు భూమి పోరాటాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన మరణం పార్టీకి మరియు ఈ ప్రాంత ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. కాక భూపతి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూపతి మృతదేహానికి పూలమాలలు వేసి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కారం మల్లేష్, కారం రాజులు, ధర్మల రాంబాబులు, సున్నం రామారావు, కుంజా జోగ్గయ్య, జెడ్డి నారాయణ, పెడకం లక్ష్మయ్య, జెడ్డి ముత్యాలు, కాక బాబు తదితరులు పాల్గొన్నారు.



## మూడు గ్రామాల్లో ఘనంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

**పాల్గొన్న మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే మట్ట రాఘమై దయానంద్..**

తల్లాడ జూలై 5 :ప్రభాత్ వార్త: తల్లాడ మండలంలో మూడు గ్రామాల్లో ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై జిల్లా





నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్యక్రమాలలో పాల్గొని ఆశీర్వాదాలు తీసుకున్నారు గొల్లగూడెంలోని వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనగా అర్చకులు ఆశీర్వదించారు ఈ సందర్భంగా పొంగులేటి ఆలయ కమిటీ కి ప్రకటించిన లక్ష రూపాయల నగదును నిర్వాహకులు దుండేటి వీరారెడ్డి ముత్తారెడ్డి కి అందజేయగా వారు మంత్రి ఎమ్మెల్యేను సన్మానించారు రేణుక తల్లి ఎల్లమ్మ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా పాల్గొని భక్తులతో గడిపారు ఈ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అలాగే తెల్లగారంలో కట్ట మైసమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని మహిళలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీ మ్రెడ్డి గోవింద శ్రీను రాయల రాము గణేశులా రవి తుమ్మలపల్లి రమేష్ ఎర్రి నరసింహారావు వేమిరెడ్డి కృష్ణారెడ్డి పగడాల లచ్చిరెడ్డి కోసూరు వెంకటేశ్వర్లు అడపా అనిల్ భూక్య కాశోజి కటికి కిరణ్ కుమార్ కోడూరు రాము తూము నరసింహారావు పాల్గొన్నారు

**..సర్పంచ్ పూజలు..**

గొల్లగూడెం గ్రామంలో సర్పంచ్ కోదూరి వీర కృష్ణ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## పొంగులేటి దయానందులు పరామర్శలు ఆశీర్వాదాలు..

తల్లాడ జూలై 5: ప్రభాతవార్త: రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై దయానంద్ ఆదివారం గొల్లగూడెంలో పలువురిని పరామర్శించి ఆశీర్వదించారు ముందుగా దొండేటి కేశవరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు కొద్దిసేపు ముచ్చటించిన అనంతరం గునారెడ్డి ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గొడుగునూరు లక్ష్మీ మ్రెడ్డి, కాపా సుధాకర్ ,తుమ్మలపల్లి రమేష్ , ఏరు నరసింహారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు






## విజయ్ బాబు పై ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట రూరల్ జూలై 5 ప్రభాతవార్త : నల్లకుంట భూ వివాదంలో రైతులు ముప్పా విజయబాబుపై చేసిన ఆరోపణలపై దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వినాయక ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో నల్లకుంట 273/1 సర్వే నెంబర్ కు



సంబంధించి భూ వివాదంలో ఎలాంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్ నాయకుడు ముప్పా విజయబాబు పేరును ప్రస్తావించడాన్ని తప్పు పట్టారు. వ్యక్తిగత భూవివాదాలను రాజకీయ రంగు పూసి నిరాధార ఆరోపణలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యని పేర్కొన్నారు. వాస్తవాలను ప్రక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ముప్ప విజయ్ బాబును లాగడం సరికాదన్నారు. ఏదైనా భూ వివాదం ఉంటే సంబంధిత అధికారులు న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. రాజకీయ నాయకుల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇటువంటి ఆరోపణలు కొనసాగితే చట్ట పరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, దిశ కమిటీ సభ్యురాలు సొంగ యేసుమణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, సర్పంచి పగడాల రమాదేవి రాంబాబు, జమీదార్ బంజర్ సర్పంచ్ ఈ .నాగభూషణం, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు రొయ్యల కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల నర్సి, చిన్న శెట్టిగంధర్, చిర్రేని వెంకయ్య, దారా రంగారావు, చింతల మురళి, రాంబాబు, ఆళ్ల పండు ముప్పా విజయ్ బాబు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తాటి రత్నకుమారి 12వ వర్ధంతి

దమ్మపేట రూరల్ జూన్ 5 ప్రభాతవార్త : దమ్మపేట మండల కేంద్రంలోని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు సతీమణి తాటి రత్నకుమారి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తాటి రత్నకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఏన్కూరు యాదవుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు కార్యక్రమం.

**బొడ్రాయికి..పోతురాజుకి..మైసమ్మ తల్లికి జలాభిషేకం.**

ఏన్కూరు,జూలై 05, ప్రభాతవార్త :మండల కేంద్రమైన ఏన్కూరు లో యాదవుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాల కార్యక్రమాన్ని మహిళలు భక్తి శ్ర ద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలంతా ఉదయాన్నే తలంటు స్నానాలను ఆచరించి.. వారి ఇంటికి మామిడి తోరణాలు కట్టుకొని ఇళ్లను అందంగా అలంక రించారు.దీంతోపాటు ఒకేసారి మహిళలంతా గ్రామంలో గంగాలమ్మ తల్లి పండుగ జరుపుకోవడంతో పాటు సందడి వాతావరణ కనిపించింది



.మహిళలు వేకువ జామునే ఇండ్లలో ప్రత్యేక పిండి వంటకాలు తయారు చేసుకుని..ఊరేగింపుగా మేళా తాళాలతో..డప్పు చప్పులతో ఊరేగిం పుగా సామూహికంగా బయలు దేరి గ్రామములో ఉన్న బొడ్రాయి. ..పోతురాజు వద్దకు మహిళలు నైవేద్యాలను నె త్తి మీద పెట్టుకొని ఊరేగిం పుగా తీసుకు వచ్చారు.గ్రామంలో ఉన్న గ్రామదేవతలైన బొడ్రాయి. ..పోతురాజుకు..మైస మ్మ తల్లికి మహిళలు జలాభిషే కం చేసి..ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు తీసుకువచ్చి నైవేద్యాలను బొడ్రాయి కి చూపించి అక్కడ మొక్కులు చెల్లించారు.అనంతరం ప్రధాన గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు చే రుకొని పసుపు కుంకుమలతో తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లాపాపలతో చల్లగా ఉండా లని..వర్షాలు బాగా పడాలని.. పంటలు సమృద్ధిగా పండాలని..ఊరికి ఎలాంటి రోగాలు రాకుండా గంగమ్మ తల్లి కాపాడాలని గ్రామ దేవతను వేడు కున్నారు.గంగమ్మ..కరుణ చూపు తల్లి..అంటూ మహిళలు వేడుకున్నారు.స కాలంలో వర్షాలు కురిపించి పంటలు బాగా పండేలా దీవించమ్మ అంటూ మహిళలు వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో బీటీ ముత్తయ్య,బీటీ నరసింహ రావు,బిక్షపతి, కళ్యాణ్, నాగరాజు,పదిమల వెంకటేశ్వర్లు,వెంకటేష్,బ్రహ్మం, మురళీకృష్ణ,పాముల నరసింహారావు,యాదవ సంఘం పెద్దలు,పాల్గొన్నారు.

# కొత్తపల్లి కృష్ణారావుకు అక్షర రత్న పురస్కారం

కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త: సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా శ్రీ శ్రీ కళావేదిక.. కృష్ణ వేణి కవితోత్స వం విజ యవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ద్విశత కవి సమ్మేళనం లో ఖమ్మం పట్టణానికి చెందిన కవి, రచయిత,మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " కల్మషాలు లేని లోకం కోసం "అన్న కవితకు "అక్షర రత్న "పురస్కారం అందుకోవడం జరిగింది.కళారత్న రంగిశెట్టి ర మేష్,శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ , శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది కవులు తమ కవితా గానం విని పించారు.ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గాజుల భారతి, బుక్కా సత్యనారాయణ కవి కృష్ణారావు ను అభినందిం చారు.




# మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి**

**రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు పంపిణీ చేయాలి**

**ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి బండి పద్మ**

వైరా టౌన్ జూలై 5 (ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేయాలని, ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని అ ఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన ఐద్వా వైరా డివిజన్ కమిటీ సమావేశంలో ఐద్వా సీనియర్



నాయకురాలు అమరజీవి మాణికొండ సూర్యవతి చిత్రపటానికి మాచర్ల భారతి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం, వివాహ సమయంలో తులం బంగారం, డిగ్రీ చదువుతున్న విద్యార్థినీలకు స్కూటీలు పంపిణీ తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేరుగు రమణ, బండి పద్మ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం, విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వలన పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తున్నాయని, మహిళల్లో పోషకాహార లోపం, రక్తహీనత సమస్యలు అధికంగా ఉన్నాయని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేయాలని కోరారు. ఐద్వా డివిజన్ కమిటీ సభ్యురాలు తోట కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మన్నెపల్లి పద్మా, ఆరెంపుల మణి, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త: కామేపల్లి రైతు వేదికలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, సీఎం



రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చెక్కులు పంపిణీ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఆదివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖల అధ్యక్షులు,సేవదళ్ నాయకులు,సర్పంచులు, ఉపసర్పంచులు, పాలకవర్గ సభ్యులు,సొసైటీ చైర్మన్ లు,సొసైటీ డైరెక్టర్ లు అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చే యాలని ఆయన కోరారు.




# కులమతాలకు అతీతంగా ముత్యాలమ్మ తల్లి నూతన గుడి నిర్మాణానికి నూతన కమిటీ ఏర్పాటు

వైరా టౌన్ జూలై 5 (ప్రభాతవార్త) వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4 వార్డుల కు సంబంధించి కులాలకు అతీతంగా అన్ని కులాల వారు 2 వార్డ్ లోని మహాలక్ష్మి



అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా చెరువు సమీపంలో ఉన్న 130 సంవత్సరాలు చరిత్ర కలిగిన పురాతన ముత్యాలమ్మ తల్లి విగ్రహానికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. అలాంటి పురాతన చరిత్ర కలిగిన ముత్యాలమ్మ తల్లి వద్ద గుడిని నిర్మించేందుకు అన్ని కులాల వారి సహకారంతో నూతన నిర్మాణానికి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు వార్డుల ప్రజలు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి గుడి కట్టడానికి అందరం ముందుకు వస్తున్నామని. వైరా మున్సిపాలిటీలో చాలామంది గుడి నిర్మాణానికి చేయూతని అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులాలకు అతీతంగా పలు వార్డు లో ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ లీకేజీ పనులను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ కట్ల సంతోష్

వైరా టౌన్ జూలై 5 (ప్రభాత వార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ భగీరథ అధికారులతో మాట్లాడి మరమత్తులు చేయాలని తెలపడంతో ఆదివారం పనులు చేపట్టారు. ఈ లీకేజీ పనులను వైస్ చైర్మన్ కట్ల సంతోష్ దగ్గరుండి పరిశీలించారు. త్వరగా లీకుల మరమ్మతులు పూర్తి చేయాలని ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్ పలువురు మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్మలచెరువులో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

గరిడేపల్లి, జులై 5, ప్రభాతవార్త : గరిడేపల్లి మండలంలోని కలమలచెరువు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 26వ వార్షిక కళ్యాణోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం ఆన్నవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని శీతల తండా గ్రామ సర్పంచ్ గుగులోతు లక పతి బుజ్జి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గోదాదేవి, శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు వంగిపురం వినయాచార్యులు, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి శిఖర ప్రతిష్ట మహోత్సవం....

## - హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు..

**సత్తుపల్లి జులై 5 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటుచేసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. గ్రామ అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఏర్పాటుచేసిన ఈ మహోన్నత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు హాజరై ప్రారంభోత్సవం చేసి స్వామివారి సన్నిధిలో వారు ప్రత్యేక పూజలు చేశారు.గ్రామప్రముఖులుమాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) కుటుంబీకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో గ్రామ అభివృద్ధి ప్రదాత ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ మహోన్నత కార్యక్రమానికి గంగారం గ్రామంతో పాటు బేతుపల్లి, పాకలగూడెం, రామ గోవిందాపురం, తాళమడ, నాచారం, తదితర గ్రామాలనుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మహాన్న ప్రసాదాన్నిస్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల రేవతి, ఉప సర్పంచ్ బెజవాడ రాధ, వార్డ్ నెంబర్లు కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, జల్లిపల్లి వాసుదేవరావు, తదితరగ్రామ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.అనంతరం రామ్ గోవిందాపురం గ్రామంలోని సిద్దినీ నాగేశ్వరావు, వరమ్మ కుమారుడు మంగరాజు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు. అనంతరం నారాయణపురం గ్రామంలో శ్రీ శిరిడి సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాన్సర్ పేషెంట్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రారంభించారు.

# సొసైటీ కార్యాలయంలో మొక్కలు నాటిన అధ్యక్షుడు కృష్ణయ్య...

**సత్తుపల్లి జూలై 5 ప్రభాతవార్త :** సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్లో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో సహకార వారోత్సవాల్లో భాగంగా ఆదివారం డిసిసిబి డైరెక్టర్, సొసైటీ చైర్మన్, చల్లగుండ్ల కృష్ణయ్య మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచుకుందామని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు, సొసైటీ డైరెక్టర్లు బొంతు శ్రీనివాసరావు, చల్లగుండ్ల నరసింహారావు, పాలకవర్గ సభ్యుల తోపాటు, రైతులు, సొసైటీ సీఈవో వీరస్వామి సొసైటీ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత: పొంగులేటి

- రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
- మండలంలో 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**కల్లూరు, జులై 05, ప్రభాతవార్త:**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి కిష్టారం, వైరా నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు ఆనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర సత్తుపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోర్టు అర్జున్ రావు, కల్లూరు మండల అధ్యక్షులు ఉస్మాన్, పదో వార్డు కౌన్సిలర్ పెద్ద బోయిన నరసింహారావు, 11వ వార్డు కౌన్సిలర్ కృష్ణం శెట్టి ఏడుకొండలు లక్షి ్మ, డీఎస్పీ వసుంధర యాదవ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఏడో రోజుకి చేరిన సింగరేణిలో రిలే నిరాహార దీక్షలు...

**సత్తుపల్లి జులై 5 ప్రభాతవార్త:**



సత్తుపల్లి ఏరియా జి.ఎం. కార్యాలయం ముందు సమస్యల సాధన కోసం ˆకోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి.అధికారుల న్యాయమైన డిమాండ్లయిన పే అప్‌గ్రేడేషన్, పి.ఆర్.పి, మా హక్కు అనే నినాదాలతో ఈ నిరసన కార్యక్రమం కొనసాగుతోంది.నేటి 7వ రోజు దీక్షలో జేవిఆర్ఓసికి చెందిన కింది అధికారులు కూర్చున్నారు. జి. కళ్యాణ్ రామ్( ఎస్ ఓ ఎమ్ జేవిఆర్ఓసి ) బి. వీరప్రసాద్ (డిప్యూటీ ఎస్సీ జేవిఆర్ఓసి) కొమ్ము రాజేష్ (డిప్యూటీ మేనేజర్ ఓసి) కె. శ్రీనివాస్( వెల్ఫేర్ ఆఫీసర్ జేవిఆర్ఓసి) లు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు.

# సత్తుపల్లి ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం..

## - ఏరియా ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఐఎన్టీయూసీ..

**సత్తుపల్లి జూలై 5 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలోఐ.ఎన్.టి.యూ.సీ నాయకులుకోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కి ఏర్పాటు , ఉద్యోగుల నివసించే కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏసి లు ఏర్పాటు , ఇండోర్ స్టేడియం ప్రారంభించాలని , చిల్డ్రన్ పార్క్ , కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీలో మౌలిక వత్తులు మెరుగుపరుస్తూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని , ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష ్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, జే వి ఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికారులు,ఎన్ వి ఆర్ ప్రహ్లాద్ సునీల్ వర్మ, ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీనివాస్ రావు ఏరియా ఇంజనీర్ సోమశేఖర్ , పర్సనల్ ఆఫీసర్ తిరుపతి, డీజీఎం జేవియర్ సిహెచ్ పి సురేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు , సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు , సంక్షేమ అధికారులు కావ్య , శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు , ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు కోటేశ్వరరావు , క్రాంతి కుమార్, నాగ ప్రకాష్ పాల్గొన్నారు.






## ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తా

**పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమని పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం బోదులబండ గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా, తాను ఎల్లప్పుడూ జనం లోనే ఉంటానని ఆయన చెప్పారు. ప్రజల శ్రేయస్సు కోసమే తాను నిరంతరం శ్రమిస్తానని ఆయన చెప్పారు. బోదులబండ గ్రామంలో ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి కటాక్షంతో ఊరిలోని రైతులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. తనకు ఏ రాజకీయ పార్టీతో వ్యత్యాసాలు, ఎవరిపైనా ద్వేషం లేవని, తాను నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తూ ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమ్మదన ప్రవీణ్, చెరువు మాదారం గ్రామ సర్పంచ్ అమరగానియల్లయ్య, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండ రంగయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు నెల్లూరి లీలాప్రసాద్, అనగాని నరసింహారావు, అనిత, లింగం యలమంద, ఎండీ. వాజిద్, షేక్. హుస్సేన్, కుండా శ్రీనివాసరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీను, బోనగిరి కిరణ్, జటంగి వెంకన్న, కొండా కనక ప్రసాద్, పగిడిగత్తుల రాంబాబు, గొలుసు రవి, మాదాసు ఆదాం పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ తో పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతు వెంకటేశ్వర్లు

**బాధితుడు భావోద్వేగంతో మంత్రి శ్రీనివాసరెడ్డికి రైతు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు**

*నేలకొండపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :*

తన తండ్రి చనిపోయాడని తమ వారసత్వంకు సంబంధించిన భూమిని తమ కుటుంబ సభ్యుల పేరు మీద పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని గత ఐదేళ్లుగా నేలకొండపల్లి లోని ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం కలగలేదు. అప్పటి అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా సదర్ రైతు తిరిగినా పట్టాదారు పాస్ పుస్తకం రాలేదు. ప్రజాదర్బార్ లో దరఖాస్తు చేసుకోవడంతో పట్టాదారు పాసు పుస్తకాన్ని ఇంటికి తీసుకు వచ్చి ఇచ్చారని బాధిత రైతు వెంకటేశ్వర్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుట భావోద్వేగంతో వివరించారు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ పర్యటన సందర్భంగా లబ్ధిదారుడైన రైతు వెంకటేశ్వర్లు తన ఆవేదనను వెలుబుచ్చారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన ఐదు ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకం కోసం ప్రతి రోజు కార్యాలయం చుట్టూ తిరిగాడు. తన తండ్రి మృతి చెందటంతో ఐదు ఎకరాలను తన కుటుంబ సభ్యుల పేరు మీదన పుస్తకాలు ఇవ్వాలని అప్పటి అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారుల వద్దకు ప్రతి రోజు కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని వాపోయారు. గత కొద్ది రోజుల క్రితం మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పట్టాదారు పాసు పుస్తకం కోసం మంత్రికి వినతి పత్రం అందించారు. అంతే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాలను తన ఇంటికి వచ్చి అందించారని సదరు రైతు తాళ్లూరి వెంకటేశ్వర్లు భావోద్వేగంతో వాపోయారు. తన కష్టంను తీర్చేందుకు దేవుడులా ఇంటికి వచ్చి వరం ఇచ్చినట్లుగా ఉందని మంత్రి కి బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా దర్బార్ నా జీవితంలో వెలుగులు నింపిందన్నారు. మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్ అనంతు కాశయ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, కోరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, జెర్రిపోతుల అంజని, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సేవే పరమో ధర్మం..

**నల్లగొండలో మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ-సురక్ష ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ..**

**168 మందికి ఉచిత వైద్య సేవలు**

**నార్కట్పల్లి ప్రభాతవార్త, జూలై 05** పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ జిల్లా శాఖ, సురక్ష ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల విశ్వకర్మ భవనంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసోజు యాదగిరి చారి, ప్రధాన కార్యదర్శి పెండుట సోము జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా నిపుణులైన వైద్యులతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. శిబిరంలో సురక్ష ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు రోగులను క్షుణ్ణంగా పరీక్షించి ఈసీజీ, రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కొందరిని తదుపరి చికిత్స కోసం సురక్ష ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో నల్లగొండ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన 168 మంది ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని లబ్ధి పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు శ్రీపాద కృష్ణమాచారి, మాజీ గౌరవ అధ్యక్షులు కొండోజు కృష్ణమాచారి, వైద్య శిబిరం నిర్వహణ కమిటీ కన్వీనర్ కటక వెంకటాచారి, కోశాధికారి తరునోజు భీష్మాచారి, ఉపాధ్యక్షులు బొరోజు రాఘవాచారి, దాసోజు బ్రహ్మచారి, పందిళ్లపల్లి బ్రహ్మచారి, పగిరోజు ఆచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పోలోజు శ్రీనివాసచారి, దేవులపల్లి వెంకటాచారి, సలహాదారులు కంచనపల్లి షణ్ముఖాచారి, ఆర్థిక కమిటీ సభ్యులు చొల్లేటి లక్ష్మణ్, వివాహ పరిచయ వేదిక సహాయకురాలు ఉమారాణి, కార్యదర్శులు కొల్లోజు వంకరచారి, కూరెల రాఘవాచారి, మోరా షణ్ముఖాచారి, వైద్యులు, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## భక్తరామదాసు మందిరంలో విజయనగరం భక్తుల చేత రామదాసు కీర్తనల కచేరీ

*నేలకొండపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :*

భక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఆదివారం విజయనగరంకు



చెందిన శ్రీరామదాసు సంకీర్తన ప్రచార సమితి బృందం సభ్యులు రామదాసు కీర్తనల కచేరి నిర్వహించారు. ఆసంస్థ వదో వార్షికోత్సవం సందర్భంగా 30 మంది భక్తులు ఇక్కడి రామదాసు ధ్యాన మందిరం నందు రామదాసు కీర్తనలను ఆలపించారు. రామదాసును కీర్తిస్తూ నిర్వహించిన కచేరి అందర్నీ అలరించింది. తొలుత మందిరం లోని శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత భక్త రామదాసు విగ్రహాల వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగర సంకీర్తన ప్రచార సమితి ప్రతినిధులు నౌడూరి కాశీప్రసాద్, వెంకటసుబ్బయ్య, జగన్నాధరాజు, స్థానిక రామదాసు ధ్యాన మందిరం పూజారి సామిత్రి రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, జూలై 5, (ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. మండలం లోని వరద గ్రామంలో జాన్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు, అలాగే చెర్వుఅన్నారం గ్రామం లో చౌపుగోని నర్సయ్య కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, చెరువు అన్నారం మాజీ ఎంపీటీసీ ఎద్ద పెద్ద రాములు, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, చౌగోని రవి గౌడ్ పాల్గొన్నారు.

## చెరువుగట్టులో భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

**: ముప్పిడి మారయ్య**

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 05** నార్కట్‌పల్లి మండలంలోని చెరువుగట్టు క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని సామాజిక ఉద్యమకారుడు, ఔరవాణి కాంటెస్టెడ్ సర్పంచ్, సీనియర్ సిటిజన్ ముప్పిడి మారయ్య చెరువుగట్టు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ వేలాది మంది భక్తులు చెరువుగట్టుకు వస్తున్నప్పటికీ మహిళల కోసం సరిపడా స్నానపు గదులు, వాష్‌రూమ్‌లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే భక్తులు విశ్రాంతి తీసుకునే ప్రదేశాల్లో ఫ్యాన్లు లేకపోవడంతో, దోమల సమస్యతో పాటు ఉక్కపోత కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొందరు ప్రయాణికులు సౌకర్యాలు లేక తమ సొంత వాహనాల్లోనే రాత్రి బస చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. గుట్టపై కూడా ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణలో యాదాద్రి తర్వాత రెండో తిరుపతిగా పేరుగాంచిన చెరువుగట్టులో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మహిళల కోసం ప్రత్యేక స్నానపు గదులు, వాష్‌రూమ్‌లు, భక్తుల విశ్రాంతి కోసం ఫ్యాన్లు తదితర సౌకర్యాలను త్వరితగతిన ఏర్పాటు చేసి, చెరువుగట్టును మరింత అభివృద్ధి చేయాలని ముప్పిడి మారయ్య కోరారు.

# పేదవాడి పక్షపాతి... ప్రజా ప్రభుత్వం

**పేదల కష్టాన్ని శ్రమను దోసుకున్న**
**బిఆర్ఎస్ ప్రభుత్వం**
**త్వరలో పేదవారికి ప్రభుత్వం**
**శుభవార్త చెప్తుంది**
**మహిళలను కోటీశ్వరులు చేయాలని**
**63 వేల కోట్లు రుణాలిచ్చాం**
**అవుట్డోర్ స్టేడియం శంకుస్థాపనలో**
**మంత్రి పొంగులేటి**



**సత్తుపల్లి జులై 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వంగా కొనసాగుతుందని, గత ప్రభుత్వం పేదల కష్టాన్ని శ్రమను దోచుకొని పేదవారికి అన్యాయం చేసిందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత బిఆర్ఎస్ పాలనపై మండిపడ్డారు. సత్తుపల్లి డిగ్రీ కళాశాలలోని రెండు కోట్ల రూపాయల అంచనాతో నిర్మించనున్న అవుట్డోర్ స్టేడియం పనులకు, యాతాలకుంట, బొగ్గపాడు గ్రామాలకు వెళ్లేందుకు మూడు కోట్ల 75 లక్షలతో నిర్మించిన బ్రిడ్జికు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పేద ప్రజలు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ ప్రభుత్వం త్వరలో తీపి కబురు చెప్పనుందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ గురైన వారి నుండి ఇప్పుడు వరకు 16 ఎకరాలు గుర్తించడం జరిగిందని ఇంకా కొంతమంది దగ్గర ఉన్నటువంటి భూమిని కూడా త్వరలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన అనంతరం పేద ప్రజలకు ప్రభుత్వం త్వరలో తీపి కబురు చెప్పనుందని మంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుని కమిషన్ల కోసం కక్కుర్తి పడి నిర్మించి దాన్ని నిన్న బి ఆర్ ఎస్ నేతలు చూసి మరమ్మతులు చేయలేదంటూ అనటం సిగ్గుచేటుగా ఉందని మంత్రి పొంగిలేటి ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులు చేయటమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 63 వేల కోట్ల రూపాయలు వడ్డీ రుణాలు ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, బస్సులు, వడ్డీ లేని రుణాలు, తదితర ఎన్నో వారికి ఈ ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న పేదవారి సొంత ఇంటి క నెరవేర్చాలని మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇల్లు ఇవ్వటం జరిగిందని, రెండో దశకింద రెండున్నర లక్షల ఇల్లు పేదలకు మంజూరు చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని మంత్రి అన్నారు. రైతుబంధు దుర్వినియోగంపై స్పందించిన ఆయన కొన్ని గ్రామాల్లో వేల ఎకరాలు బోగస్ పాస్ పుస్తకాలు సృష్టించి అక్రమంగా రైతుబంధు పొందినట్లు గుర్తించామని ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి వాస్తవ భూస్వాములకు పాస్ పుస్తకాలు అందజేసి, అక్రమార్కులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పొంగిలేటి హెచ్చరించారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ లా ద్వారా 20వేల కోట్ల రూపాయలతో మరమ్మతు పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటివరకు 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, సంవత్సరాలు తరబడి బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు పారదర్శకంగా బదిలీలు కూడా నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, కమిషనర్ కే నరసింహ, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి, మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, కౌన్సిలర్స్ ఇరువాడ అపర్ణ నాగ భూషణం, తోట సుజలా రాణి, దూదిపాల రాంబాబు, తదితరులతోపాటు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలి

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి జూలై 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా, సురక్షి తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం బోదులబండ గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్ అనంతు కాశయ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు, కోరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజవత్ శివాజీ,జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల అంజని, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు, రాయపూడి రోహిత్, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జునరావు, నంబూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘరానా మోసం.!

**యజమానులను నమ్మించి కార్లు**
**తీసుకువెళ్లి తాకట్టులు**
**ఆపై యజమానులకు కట్టుకథలు**
**ఓ వికలాంగ ఒంటరి మహిళ**
**కారును ఎత్తుకు వెళ్ళిన ఖతర్నాక్**
**కంత్రి డ్రైవర్**
**తమ కార్ తెచ్చి ఇవ్వాలంటే తిరిగి**
**వేధింపులు**
**దాడులు చేస్తానని బెదిరింపులు**
**పోలీసులకు ఫిర్యాదు చేసినా**
**పట్టించుకోని ఖాకీలు**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

కాదేది మోసానికి అనర్హం అంటూ ఇప్పుడు ఖమ్మంలో కొత్త మోసాలు వెలుగు చూస్తున్నాయి. యజమానులను నమ్మిస్తున్న కొందరు కంత్రి కార్ డ్రైవర్లు వారి వాహనాలను ఎత్తుకు వెళ్లి ఇతర రాష్ట్రాలు ప్రాంతాల్లో తాకట్టులు పెట్టుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యజమానులు తమ వాహనాలు తనకి ఇవ్వాలని అడగడంతో తిరిగి వారిపైనే ఇప్పుడు ఎదురుదాడికి దిగుతున్న వైనాలు చోటుచేసుకుంటున్నాయి.

గతంలో సెల్ఫ్ డ్రైవ్ కార్లను తీసుకువెళ్లి కారు యజమానులను తీవ్ర ఇబ్బందులు గురిచేసిన ఓ ముఠా ఇప్పుడు తాజాగా ఓ ఒంటరి మహిళ కొనుగోలు చేసుకున్న వాహనానికి తాత్కాలిక డ్రైవర్గా వచ్చిన వ్యక్తి తమ బంధువుల ఇంట్లో శుభకార్యం ఉందని వాహనం ఇస్తే కుటుంబ సభ్యులతో వెళ్లి తిరిగి వచ్చి వాహనాన్ని ఇస్తానని నమ్మబలికి తెశ16తెళ0786 తవేరా వాహనాన్ని ఫిబ్రవరి 5వ తారీఖున తీసుకువెళ్లినాడు. అదే రోజు రాత్రి 10 గంటల తర్వాత తిరిగి వచ్చి తమ బంధువులకు తాను డబ్బులు ఇవ్వాలని, అందుకు వారు నా వద్ద ఉన్న కారును బలవంతంగా తీసుకువెళ్లారని యజమానికి మాయమాటలు చెప్పాడు. మనుసటి రోజు ఖమ్మం రూరల్ పోలీసులకు తన బంధువులు తన వద్ద నుంచి కారు తీసుకు వెళ్లారని అది ఇప్పించాలని సదరు డ్రైవర్ పోతురాజు శ్రీనివాస్ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును విచారణ చేసిన అనంతరం సదరు డ్రైవర్ చెబుతున్న ప్రకారం ఫిర్యాదులో పేర్కొన్న విధంగా కామంచికల్ గ్రామంలో అలాంటిదేమీ జరగలేదని రూరల్ పోలీసులు తేల్చి చెప్పి సదరు కారు యజమాని అయిన బాధిత మహిళను తాను స్థానికంగా నివాసం ఉండే ఏరియా పోలీస్ స్టేషన్లో సదరు కార్ డ్రైవర్ పై ఫిర్యాదు చేయాలని సూచించారు.

అనంతరం విషయాన్ని తాను స్థానికంగా నివాసం ఉండే ఏరియా పోలీస్ స్టేషన్ అయిన వన్ టౌన్ లో ఏప్రిల్ 20న జరిగిన ఘటనపై బాధిత మహిళ ఫిర్యాదు చేశారు. అయినా విషయం తమ పరిధిలోకి రాదని మేము కేసు నమోదు చేయమంటూ స్థానిక వన్ టౌన్ పోలీసులు ఆమెకు చెప్పడంతో సదరు బాధితురాలు గ్రీవెన్స్ లో సిపి సునీల్ దత్ కలిసి సమస్య విన్నవించు కున్నారు. అయినా ఇప్పటివరకు పోలీసులు తన ఫిర్యాదును తీసుకోలేదని, నాలుగు నెలలుగా కాళ్లు అరిగేలా పోలీస్ స్టేషన్లను చుట్టూ తిరుగుతున్నానని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితురాలికే తిరిగి వేధింపులు. మోసపూరితంగా తను నమ్మించి తన కారు ఎత్తుకు వెళ్ళిన వ్యక్తి గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు తనకు తెలిసిన పెద్ద మనుషులకు విషయం తెలిపి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతుండడంతో కార్ ఎత్తుకు వెళ్ళిన వెళ్లిన పోతురాజు శ్రీనివాస్ అనే వ్యక్తి తిరిగి బాధితురాలికి ఫోన్లు చేసి వేధింపులకు గురి చేయడం తనను ఎవరూ ఏమీ చేయలేరని నీ అంతు చూస్తాను అంటూ అసభ్యకరంగా, తన వ్యక్తిత్వం పై దాడికి దిగుతూ.. లైంగిక దాడి చేస్తానంటూ... ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తానంటూ బెదిరింపులకు దిగడంతో బాధితురాలు తీవ్ర మనోవేదనకు గురవుతోంది..

ప్రతిరోజు శ్రీనివాస అనే వ్యక్తి ఫోన్లు చేస్తూ అసభ్యకర మెసేజ్లు చేస్తూ తను మానసికంగా వేధింపులకు గురిచేస్తూ తాను ఆత్మహత్య చేసుకునేలా పురుగొ ల్పుతున్నాడని బాధితులు కన్నీటి పర్యంతం అవుతుంది. ఈ ఘటనపై తనకు పోలీసు ఉన్నతాధికారులు న్యాయం చేయాలని, తనకు ప్రాణ రక్షణకల్పించాలని బాధితురాలు వేడుకుంటుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు ఈ విషయం లోతుగా విచారిస్తే మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.